విశాలాంధ్ర

విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ఎస్టీయూ మండల వార్షిక కౌన్సిల్ ఎన్నిక

విశాలాంధ్ర, మచిలీపట్నం : స్థానిక రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో నూతనంగా ఎస్టీయూ మచిలీపట్నం మండల వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఎన్నికల అధికారి యు.వి.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగింది. నూతనంగా ఎస్టీయూ మచిలీపట్నం రూరల్ మండల అధ్యక్షుడిగా వై.సుబ్రహ్మణ్యేశ్వరావు, ప్రధాన కార్యదర్శిగా జుజ్జవరపు రాజు, ఆర్థిక కార్యదర్శిగా మేకా రాంకుమార్ లను ఎన్నుకున్నారు. ఎస్టీయూ కృష్ణాజిల్లా అధ్యక్షుడు పీకా ఇమ్మానియేల్, రాష్ట్ర కౌన్సిలర్, కృష్ణాజిల్లా కార్యదర్శి పి.గోపాలకృష్ణ, కృష్ణ జిల్లా ఆర్థిక కార్యదర్శి కొనతం మాధవరావు ఎన్నికైన నాయకులను అభినందించిన వారిలో ఉన్నారు.

ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

విశాలాంధ్ర, మచిలీపట్నం : స్థానిక సీపీఐ కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు మాట్లాడుతూ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని, ఆయన రచించిన రాజ్యాంగంవల్లే నేడు అనగారిన వర్గాలు రాజ్యాధికారాన్ని సాధిస్తున్నాయంటే అంబేద్కర్ పుణ్యమేనని ఆయన అన్నారు. అంబేద్కర్ 69వ వర్ధంతి మనం చేసుకోవడం అందరం అదృష్టంగా భావించాలని ఆయన అన్నారు. దేశంలో ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు మహిళలకు కూడా రక్షణ లేకుండా పోయిందని, ఈ రాజ్యాంగాన్ని మార్చాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతూ మన భారతదేశాన్ని విచ్ఛిన్నం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి సీపీఐ నియోజవర్గ కార్యదర్శి ఓడుగు చైతన్యకుమార్ పూలదండ వేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజవర్గ సహాయ కార్యదర్శి యర్రం శెట్టి ఈశ్వరరావు, తాటీపర్తి రామకృష్ణ, తురక లక్ష్మణరావు, ఓడుగు రత్నకుమారి, ఓడుగు లక్ష్మి దుర్గ, అనగాని లక్ష్మి, షేక్ జాన్ బి, మనీ, మోకా సునీత, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురంలో...

స్థానిక ఈడేపల్లిలోని నారాయణపురంలో అంబేద్కర్ 69వ వర్ధంతి శనివారం జరిగింది. దళిత నాయకులు సిద్దిరెడ్డి మౌలాలి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజవర్గ కార్యదర్శి ఓడుగు చైతన్యకుమార్, తాడిపర్తి రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాల రాస్తుందని, మతతత్వం పేరుతో అన్నదమ్ముల లాంటి మన మధ్య చిచ్చు పెడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన చదువుకునే రోజుల్లో అంటరానితనానికి గురై ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఉన్నత చదువుల కోసం పై దేశాల కెళ్ళి వచ్చి స్వతంత్రం అనంతరం మన దేశం ఏ విధంగా ఉండాలని ఆయన ఆలోచన నుంచి పుట్టిందే ఈ రాజ్యాంగం అని అణగారిన వర్గాల నుండి ప్రతి ఒక్కరు ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆయన ఆలోచన విధానం ఉండేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావు, సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, ఎలిగే నాగరాజు, పాపయ్య, సిద్దిరెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం సాధించిన రోజే అంబేద్కర్‌కు నిజమైన నివాళి

విశాలాంధ్ర మచిలీపట్నం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఓగీసు పేటలోని అంబేద్కర్ విగ్రహం దళిత సంఘాల నాయకుడు యర్రంశెట్టి ఈశ్వరరావు పూలమాలవేసి, మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజకీయ మేధావుల చరిత్రలోనే విశిష్ట ఉన్నదని రాజ్యాంగాన్ని రచించి రచించి భారత ప్రతిష్టను భారతదేశంలో కాకుండా ప్రపంచంలోని గర్వించదగినదిగా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అటువంటి రాజ్యాధికా రాన్ని తూట్లు పొడుస్తున్నారని దాన్ని మార్చాలని ప్రయత్నిస్తున్నారని, ఐక్య పోరాటాల ద్వారా రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకుడు యర్రంశెట్టి శ్రీమన్నారాయణ, బండారు సత్యనారాయణ,శిరంశెట్టి చరణ్, కరపాటి స్వామి, వద్దాది నరేంద్ర, దళాయి నటరాజ్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మీకోసం విభాగంలో ఫిర్యాదు చేయండి

విశాలాంధ్ర, మచిలీపట్నం : మచిలీపట్నం ప్రజలకు నగర పరిధిలో, త్రాగునీటి సమస్యలు పరిసరాల అపరిశుభ్రత, కాలువలు శుభ్రం చేయక పోవటం, వీధి దీపములు వెలుగక పోవటం, రోడ్డు మీద ఆక్రమణల సమస్య మొదలైన నగరపాలక సంస్థకు చెందిన సమస్యలు ఎదురైనప్పుడు మచిలీపట్నం నగరపాలక సంస్థ "మీ కోసం" విభాగమునకు చెందిన 9849907989కు ఫోన్ చేయాలని నగరపాలక కమిషనర్ సిహెచ్ ఎన్. వి. వి. బాపిరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు ఫోన్ ద్వారా. గానీ, నగరపాలక సంస్థ 'మీ కోసం' విభాగమునకు వినతి పత్రం ద్వారా గానీ మీ సమస్యలను తెలపవచ్చని, సమస్యల పరిష్కారాలకు చర్యలు చేపటతామని, 'మీ కోసం" విభాగము ఉదయం ఆరు (6) గంటల నుండి రాత్రి ఎనిమిది (8) గంటల వరకు పనిచేస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని మచిలీపట్నంలోని ప్రజలు వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.

టీడీపీ నేత వెంకట్రామయ్య మృతి

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవి మండలం నాగాయతిప్పలో టీడీపీ సీనియర్ నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య శనివారం తెల్లవారు జామున మృతి చెందారు. వెంకట్రామయ్య మృతికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తన ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వెంకట్రామయ్య మృతదేహాన్ని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ సందర్శించి నివాళులు అర్పించారు. వెంకట్రామయ్య మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షుడు నడకుదుటి జనార్ధనరావు, మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, మాజీ సర్పంచులు నాగినేని శేషగిరిరావు, వేములపల్లి రవిచంద్ర, పీఏసీఎస్ చైర్మన్ బళ్ళ సీతారామ్ ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ పుప్పాల ఏసు, టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సన్నిధిలో ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు

విశాలాంధ్ర-మోపిదేవి : కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, మోపిదేవి గ్రామంలో కొలువు తీరిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని శనివారం దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు మరియు ఏపీఐఐసీ చైర్మన్ మంతిన రామరాజు (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్) స్వామి నాగపట్టలో పాలు పోసి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు అవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస రావు పాల్గొన్నారు. వీరికి స్వామివారి చిత్ర పటాన్ని, తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు తదితరులు ఉన్నారు.

భగవద్గీత విజేతలకు ప్రశంసా పత్రాల పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : తిరుమల తిరుపతి దేవస్థానము, కృష్ణాజిల్లా హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో గీతా జయంతి సందర్భంగా మచిలీపట్నంలో నిర్వహించిన కృష్ణాజిల్లాశ్రీమద్భగవగీత కంఠస్థ పోటీలు కార్యక్రమంలో జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచిన మొవ్వమండలం పెదముత్తేవిశ్రీ లక్ష్మీపతి స్వామి విద్యా విహార్ సంస్కృతోన్నత విద్యాలయం బాల బాలికలకు ఆ పాఠశాల కరస్పాండెంట్, ముముక్షుజనమహా పీఠాధిపతిముత్తేవిగౌరకృష్ణ సమక్షంలో పోటీలో పాల్గొన్న విద్యార్థులు కే సత్య మణికంఠ(10 తరగతి), కే కీర్తన (9తరగతి), సిహెచ్ రఘురాం (10 తరగతి), ఏ గోపిక (8 తరగతి) లకు ధర్మ ప్రచార పరిషత్ తురగా ప్రసాద్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ధర్మ ప్రచార పరిషత్ ప్రతినిధి తురగాప్రసాద్ మాట్లాడుతూ సంస్కృత భాష అభివృద్ధికి తిరుపతి దేవస్థానం తన వంతు సహకారం అందింస్తోందన్నారు.

విద్యార్థినులకు కరాటే డెమో

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్- 3 లో భాగంగా కళాశాలలో 362 మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సమావేశం నిర్వహిం చారు. విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే అధ్యాపకులు విద్యార్థులకు తల్లిదండ్రులకు పలుసలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డి సత్యనారాయణ నిర్వహించగాగ్రామ సర్పంచ్ తూము పూర్ణ చంద్ర రావు,తృతీయ శ్రేణి శాఖ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మండవ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కష్టపడితే చదివితే ఉన్నత శిఖరాలు సాధించవచ్చు : డీఎస్పీ ధీరజ్

విశాలాంధ్ర-గుడివాడ : ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివితే ఉన్నత శిఖారాలు సాధించ వచ్చని, తల్లిదండ్రులను పట్టించుకోని ఈ రోజులలో బండి గోవర్ధనరావు తన తండ్రి బండి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం 250 మంది ఎస్.ఎస్టీ విద్యార్థులకు స్టడి మెటిరియల్ ఇవ్వడం అభినందనీయమని డీఎస్పీ దీరజ్‌వినీల్ అన్నారు. శనివారం స్థానిక ఏజికె ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు బండి గోవర్ధరావు అధ్వర్యంలో మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ,ఎస్టీ బాలబాలికలకు మనిమం స్టడీ మెటిరియల్‌ను 2టౌన్ సిఐ హరిష్‌తో కలసి డియస్పి దీరజ్‌వినీల్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ ఎం.ఫ్రాంచీస్స్, కె.మహేష్, ఆర్.రాజు, పాఠశాల హెచ్ఎం డి.నరేంద్రబాబు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ. 18 కోట్లతో దొండపాడు-మోటూరు రోడ్డు నిర్మాణం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నియోజకవర్గ పరిధిలో రూ.18 కోట్లతో ఆర్అండ్‌బి రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. శుక్రవారం సాయంత్రం గుడివాడ రూరల్ మండలం దొండపాడు - మోటూరు రహదారికి రూ.2 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎనర్జీఎస్, జిల్లా పరిషత్, సిఎస్ఆర్ నిధులు కోట్లాది రూపాయలతో పెద్ద ఎత్తున రహదారుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాత్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబయ్య, నిమ్మగడ్డ సత్యసాయి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సహకార ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర, కూచిపూడి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జేఏసీ) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మొవ్వ లుమండలంలోనితొమ్మిది పి ఎస్ సి ఎస్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి శనివారంవిధులకు హాజరై ఆయా పి ఎ సి ఎస్ లలో గోడ పత్రికలు ఆవిష్కరించి నిరసన తెలియజేశారు. మండలంలో మొవ్వ బ్రాంచ్.పరిధిలోని కాజ, కోసూరు, మొవ్వ, మొవ్వపాలెం, కూచిపూడి, చినముత్తేవి, అయ్యంకి సొసైటీలు గూడూరు బ్రాంచ్ పరిధిలోనిఅవురుపూడి, మంత్రి పాలెం పిఏసిఎస్ లలో ఉద్యోగులుతమదీర్ఘకాల సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.జీ వో నెంబర్ 36అమలు పరిచి 2019 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం వరకుపెండింగ్ లో ఉన్న వేతనాలు సవరణ చేయాలని, అలాగే అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని గ్యాడ్యూటీసీలింగ్ లో రెండు లక్షల మాత్రమే చెల్లిస్తున్నారని, గ్యాడ్యూటీమచట్టాన్ని అమలుపరచిచట్టం ప్రకారం చెల్లించాలని, ఉద్యోగులకు ఐదు లక్షల తక్కువ కాకుండా ఆరోగ్య బీమాను కల్పించి ఉద్యోగి సర్వీసులో మరణిస్తే ఆ కుటుంబానికి ఆధారము లేకుండా పోతున్నందునప్రతి ఉద్యోగికి 50 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ వయసు ప్రభుత్వ ఉద్యోగులకు అమలయ్యే 62 సంవత్సరాలు తమకు కూడాపెంచి అమలు పరచాలని, ఉద్యోగులజీతభత్యాలను ద్యా టుపద్దులనురద్దు చేయాలని, 2019లో చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, వారికి కూడా జీ వో నెంబర్ 36 ను అమలుపరచాలని డి సి సి బి ల ద్వారా కాకుండా రైతులకు నేరుగాఋణాలు పిఏసిఎస్ లద్వారా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ,. సంఘాలు చెల్లించిన షేర్.ధనంపై కనీసం ఆరు శాతండివిడెంట్ లేదా వడ్డీ చెల్లించాలని,, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ క్లర్క్ లేదా కంప్యూటర్ ఆపరేటర్లను సీనియారిటీ ప్రాతిపదికన ఖాళీగా ఉన్న సీఈవో పదవులలో భర్తీచేయాలని, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డి ఎల్ ఈ సి ద్వారా నియామకాలు జరగాలనేతదితరసమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 6 నుండి వచ్చే సంవత్సరం జనవరి 5వ తేదీ వరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక జేఏసీ మొవ్వ మండల నాయకులు పింగళివెంకటరమణ ,జొన్నలగడ్డ సత్యనారాయణ తెలిపారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకుఈనెల8వ తారీకు సోమవారం కో-ఆపరేటివ్ బ్యాంక్ మొవ్వ శాఖా కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు బ్రాంచ్ పరిధిలోని సొసైటీల ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మైనర్లకు ఎస్ఐ కౌన్సిలింగ్

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ బస్టాండ్ సెంటర్లో శనివారం సాయంత్రం సిబ్బంది సహకారంతో వాహనాలను తనిఖీచేసి,డ్రైవింగ్ చేస్తున్నమైనర్ లకు కూచిపూడి ఎస్సై పి శిరీష తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడిపినప్పుడుప్రమాదాలు పాలైతే తల్లిదండ్రులు బాధపడే పరిస్థితి ఏర్పడతాయని కౌన్సిలింగ్ ఇచ్చి భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం అయితేవాహనాల యజమానులపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే హెల్మెట్ లేని ప్రయాణం పై కూడా ఆమె వాహనదారులకు క్లాస్ తీసుకున్నారు.

132 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర, ఉయ్యూరు : మున్సిపాలిటీ హోదాకు మారి గృహాలు, వాణిజ్య తదితర అవసరాలకు విద్యుత్ వినియోగం అధికంగా పెరిగిన నేపథ్యంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఉయ్యూరు టౌన్ లో 132 కె.వి. స్టేషన్ ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ సూపరింటెండెంట్ వి.వి. చిరంజీవికి శనివారం వినతి పత్రాన్ని అందించారు. స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన విద్యుత్ శాఖ సమీక్ష సమావేశానికి విచ్చేసిన ఎస్. ఇ ని యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ ప్రతినిధులు కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఫోరం కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ విద్యుత్ శాఖ అధికారులు ప్రతిపాదనలు, శంకుస్థాపనలు చేసినా 132 కె.వి. స్టేషన్ నిర్మాణ అంశం ముందుకు కదలటంలేదని, విద్యుత్ సమస్యల దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చిరంజీవిని ఫోరం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యు.ఎఫ్.ఆర్.టి.ఐ. కోస్తా జిల్లాల కన్వీనర్ బేతపూడి జోగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు బయ్యవరపు దుర్గా ప్రసాద్, తోట్లవల్లూరు మండల కన్వీనర్ మరీదు సాంబశివరావు,పమిడిముక్కల మండల కన్వీనర్ సాకే రాములమ్మ పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలో చైర్‌పర్సన్

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణ గ్రామ దేవత పైడమ్మ అమ్మవారు జాతర మహోత్సవాలు శనివారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి. పెడన పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ కటకం నాగ కుమారి శనివారం కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కార్య నిర్మాణ అధికారి గోవాడ వెంకటకృష్ణారావు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాటు చేశారు. రూరల్ సీఐ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సమయపాలన పాటించాలి: డిప్యూటీ ఎంపీడీవో

విశాలాంధ్ర-పెదపారుపూడి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజల కోసం మరింత మెరుగైన సేవలు అందించడానికి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని పెదపారుపూడి మండలంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ ఎంపీడీవో పూర్ణచంద్ర రావు శనివారం అన్నారు. మండలంలోని యలమర్రు, చినపారుపూడి, భూషణగూళ్ల గ్రామాల సచివాలయాలలో ఆయన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఉదయం గం 10:30 నిమిషాలకు సాయంత్రం గం5:00లు లోపు ప్రతి సచివాలయ ఉద్యోగి తంబ్ వేయాలని అన్నారు. ఒకవేళ బయటకు వెళ్ళవలసి వస్తే రిజిస్టర్ లో నమోదు తప్పనిసరిగా చేయాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా గ్రామాలలో వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించి నమోదు చేయాలని, వాటి పరిష్కార మార్గం చూపే ప్రయత్నం చేయాలని ఆయన సిబ్బందికి సూచన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దయామణి, తదితరులు పాల్గొన్నారు.

9న కొండలమ్మ ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల పరిధిలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను డిసెంబర్ 09 తేదీ మంగళవారం ఉదయం లెక్కిస్తారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్ రావు మరియు సభ్యులు, డిపార్టుమెంటు అధికారులు, గ్రామస్తులు, సేవకులు, సిబ్బంది పాల్గొంటారని ఆయన తెలిపారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం పెడసనగల్లు జిల్లా పరిషత్ హై స్కూల్ లో శనివారం యుటిఎఫ్ యూనియన్ లో ఉన్న అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చే ముద్రించబడిన 10వతరగతి స్టడీ మెటీరీయల్ ను ఆ యూనియన్ నాయకులు పంపిణీ చేశారు. 10వతరగతి లోని 43 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఆ యూనియన్ మొవ్వ మండలశాఖగౌరవ అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు కె.బ్రహ్మం పంపిణీ చేశారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సుధారాణి, మండల అధ్యక్ష ప్రధానకార్యద ర్శులు యంరవీంద్రబాబు, యం.రత్నగిరిరావు, కోశాధికారి కె.శివనాగరాజు, కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, రమణ, గోవిందరాజులు, మురళి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర గన్నవరం : విద్యుత్ లైన్ల మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును.. రేపు ఆదివారం ఉదయం 08:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ హరిబాబు తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు శ్రీనగర్ కాలనీ మొత్తం, విద్యానగర్,గాంధీ బొమ్మ సెంటర్,గౌడ్ పేట, వీనస్ బజార్, శాంతి థియేటర్ ఏరియా, మెయిన్ రోడ్ మొత్తం, బుద్ధవారం రోడ్డు, మదర్ తెరిసా కాలనీ, సుబ్బారావు నగర్ ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గ ృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు,పరిశ్రమ వినియోగదారులు సహకరించగలరని వారు కోరారు.

భూ రీసర్వే పూర్తిచేయండి : జేసీ నవీన్

విశాలాంధ్ర-బంటుమిల్లి :- రైతులందరితో కలసి సమన్వయంతో భూ రీ సర్వే ప్రక్రియను త్వరగతిన పూర్తిచేయాలని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్.నవీన్ కుమార్ అన్నారు. తహశీల్ధార్ కార్యాలయ సాధారణ తనఖీలలో భాగంగా శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్. నవీన్ కుమార్ కార్యాలయన్ని సందర్శించి రికార్డులను ,సిబ్బంది పనితీరును ,కార్యాలయ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా సిబ్బందికి పలుసూచనలిస్తు మండలం లో రీ సర్వే జరుగు విషయమై సర్వే సిబ్బంది తో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వారి కార్యాలయ సూపరింటెండెంట్ వి.సుభాష్ చంద్ర,తహసీల్దార్ కె.వి.పూర్ణ చంద్రరావు, ఎ ఎస్ ఓ శేషారావు, మండల సర్వేయర్ వి.వై.దాస్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి.శివ శంకర్,జూనియర్ అసిస్టెంట్ పి.వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు..

స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించండి

విశాలాంధ్ర-మోపిదేవి : అవనిగడ్డ నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉంది. తెలుగుదేశం పార్టీ అంత్యంత పటిష్టంగా ఉన్నదని పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస రావులు అన్నారు. మోపిదేవిలో రెండు రోజులుగా జరుగుతున్న పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ శనివారం సాయంత్రంతో ముగియగా అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబందించి మండల పార్టీల నియామకానికి కసరత్తు ముగిసిందని, మండలాల వారీగా ఒక్కొక్కరిని పిలిచి అభిప్రాయాలు సేకరించామని రామరాజు, కనపర్తి శ్రీనివాసరావులు తెలిపారు. మంచిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా మంతెన రామరాజు, కనపర్తి శ్రీనివాసరావులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

శ్రీలక్ష్మీవిఘ్నేశ్వర స్వామి ఆలయ శిఖర నిర్మాణానికి విరాళాలు

విశాలాంధ్ర-చల్లపల్లి : స్థానిక ప్రధాన సెంటర్లోని శ్రీలక్ష్మీవిఘ్నేశ్వరస్వామి ఆలయ పునః నిర్మాణం, శిఖర నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలను అందచేశారు. చల్లపల్లి ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆలయ పునఃనిర్మాణం, శిఖర నిర్మాణపు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కొర్రపాటి దుర్గారామచంద్రరావు జ్ఞాపకార్థం అల్లుడు లింగం శివప్రసాద్- విమలాదేవి దంపతులు రూ.లక్షా116, కొర్రపాటి లక్ష్మీభాయి రూ.25వేలు, డాక్టర్ చంద్రమౌళి జ్ఞాపకార్థం భార్య పున్నమాంబ రూ.25వేలు, ముక్కామల సాయిరఘు-వీణాశాలిని రూ.10వేల116, డాక్టర్ నామినేని శ్రీనివాస్-ఉమావాణి రూ.10వేల116, కొర్రపాటి కేశవరావు-జ్యోత్స్న రూ.25వేలు శిఖర నిర్మాణానికి విరాళం అందించారు. కూచిభట్ల గోపాలకృష్ణమూర్తి రూ.50వేల116, ఎస్వికె బేకరి నిర్వాహకులు పూషడపు శ్రీనివాసరావు 200 సిమెంటు బస్తాలను వితరణగా అందించారు. శనివారం పలువురు దాతలు ఆలయ, శిఖర నిర్మాణపు పనులను సందర్శించి కమిటీ పెద్దలకు విరాళాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు ఆత్మకూరి వెంకటేశ్వరరావు, నర్రా సురేంద్ర (చిన్ని), బళ్లా మధు, అర్చకులు వేమూరి శ్రీనివాసశర్మ తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి మహర్దశ

విశాలాంధ్ర-గన్నవరం : పేద ప్రజలకు ఉపయోగపడే గన్నవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి వివిధ సంస్థల నుంచి నిధులు సమీకరించడంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కృషి ఫలించింది. గన్నవరం ప్రాంత పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితం గా నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు గాను ఈ వైద్యశాలకు నిధులు తెచ్చి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే వెంకట్రావ్ భావించారు. ఎమ్మెల్యే పదవి చేపట్టినప్పటిన వెంటనే ఈ వైద్యశాల అభివృద్ధికి నిధుల కోసం వైద్య ఆరోగ్యశాఖను సంప్రదించగా నిధుల కొరత ఉందని ప్రతిపాదనలు పంపిస్తే ప్రాధాన్యతా క్రమంలో నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. యార్లగడ్డ విజ్ఞప్తి మేరకు స్పందించిన ప్రసాద్ పదవీవిరమణకు రెండు రోజుల ముందు రూ.2.25 కోట్ల నిధులను గన్నవరం సామాజిక వైద్యశాల అభివృద్ధికి కోల్ ఇండియా సిఎస్ఆర్ నిధులను మంజూరు చేశారు. ఈ నిధులతో గన్నవరం సామాజిక వైద్యశాలలో కొత్తగా నాలుగు ఓపి రూములు నిర్మాణానికి రూ.60 లక్షలు, రక్త నిల్వ గది రూ.15 లక్షలు, ఆఫీసు రూమ్ రూ. 12 లక్షలు, ఎమర్జెన్సీ రూమ్ రూ.15 లక్షలు, బయో మెడికల్ వేస్ట్ రూమ్ రూ.10 లక్షలు, పోస్టుమార్టం గది రూ. 6 లక్షలు, ఎన్బిఎస్యు రూ.12 లక్షలు, సిపాప్ ఫర్ న్యూ బోర్న్ రూ.2.91 లక్షలు, ప్లంబింగ్ పనులకు రూ. 5లక్షలు, రూ.7 లక్షల ఖర్చుతో విద్యుదీకరణ పనులుతోపాటు అధునాతన డెంటల్ చైర్ రూ.3 లక్షలు, అల్ట్రాసౌండ్ మిషన్, స్టాఫ్ నర్స్, హెడ్ నర్స్, డ్యూటీ డాక్టర్స్, ఫిజియోథెరపీ, లేబర్ తదితర గదుల నిర్మాణం, వైద్యచికిత్సలకు అవసరమైన అదునాతన వైద్య పరికరాల ఏర్పాటుకు ఈ రూ. 2.25 కోట్ల నిధులను వెచ్చించనున్నారు. త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించానున్నారు. తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి వైద్యశాలకు నిధులు మంజూరు చేసిన చైర్మన్ పోలవరపు ప్రసాద్ కు ఈ సందర్భంగా యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన గన్నవరం వైద్యశాలకు ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రత్యేక శ్రద్ధతో అధునాతన వసతులు సమకూరుతున్నాయి.

84 పాలసంఘాలకు రూ.38 లక్షల బోనసు

విశాలాంధ్ర-చల్లపల్లి : కృష్ణా మిల్క్ యూనియన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి రెండవ విడత బోనస్ ను చల్లపల్లి పాలశీతల కేంద్రం పరిధిలో 84 పాలసంఘాలకు రూ.38 లక్షల 1250లను అందచేశారు. ఆగస్టు ఒకటవ తేదీ నుంచీ నవంబరు 30వ తేదీ వరకు నాలుగు నెలల కాలానికి గాను బోనస్ చెక్కులను శనివారం చల్లపల్లి పాలకేంద్రం భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయా పాలసంఘాల అధ్యక్షులకు అందించారు.

ఎస్టీయూ గన్నవరం మండల అధ్యక్షుడిగా ఆనంద్‌కుమార్

విశాలాంధ్ర-గన్నవరం : స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సిల్వర్ జూబ్లీలో జరిగిన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్‌టియు మండల కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి విద్యాసాగర్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎం ఆనంద్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల కార్యవర్గ ఎన్నిక జరిగింది. దీనికి ఎన్నికల అధికారిగా ఏఐఎస్టిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ డీఎస్ ప్రసాదు, పరిశీలకులుగా కే వెంకటరత్నం పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో నూతన మండల కార్యవర్గ ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షులుగా ఎం ఆనంద్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆర్ ఆనంద్‌కుమార్, ఆర్థిక కార్యదర్శిగా భవిష్యత్తులో సంఘ నిర్మాణానికి కృషి చేయాలని, ఉపాధ్యాయ సమస్యలపసమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని సూచించారు.

భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయం కావాలి

- మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వివక్షతలతో కూడిన విధానాలను అవలంభిస్తున్న పాలకులు విలువలను తుంగలో తొకుతున్నారని, అత్యున్నత భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అన్నారు. భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా విజయవాడలోని 125 అడుగుల సామాజిక న్యాయమహాశిల్పం వద్ద జరిగిన నివాళి కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం విల్సన్ మాట్లాడుతూ సామాజిక న్యాయని ప్రతి రూపంగా అంబేద్కర్ నిలిచారని ఈరోజు దేశ వ్యాప్తంగానూ, ప్రపంచంలోనూ అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్నారని అన్ని దేశాల రాజ్యాంగాలను సామాజిక విలువలను క్రోడీకరించి దేశ సమగ్ర అభివృద్ధి సకల ప్రజల సమైక్యతను బాటలు వేసే రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సమితి రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి బుట్టి రాయప్ప అధ్యక్షత వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.కోటేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ కొందరివాడుగా చిత్రంచే కుట్రలు జరుగుతున్నాయని ఆయన జయంతి, వర్ధంతులు ప్రభుత్వమే నిర్వహించడంతో వివక్షతలు తొలగించాలని చెప్పారు. ఏఐటీయూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, డిహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు మాట్లాడుతూ పరిశ్రమలను, ఉపాధి కల్పనలను ప్రైవేటీకరించడం ద్వారా రిజర్వేషన్లు తొలగించే ప్రయత్నాలను వ్యతిరేకించాలని అన్నారు. న్యూడెమోక్రసీ నాయకులు రామకృష్ణ, ఆర్‌యస్‌పీ నాయకులు జానకిరాములు మాట్లాడారు. డిహెచ్‌పీఎస్ నగర అధ్యక్షులు సంగుల పేరయ్య మాట్లాడి ముగించారు. డిబీకే రావు, ప్రత్తిపాటి రాజు, ఏ.మోహన్, కూరాకుల స్టాలిన్, ఉప్పేన నరసింహా రావు, జి.ప్రసాద్, రాహెల్ బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు. మహాన్యాయ శిల్ప సందర్శనను రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26వ తేదీన డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జన్మదిన ఏప్రిల్ 14, డిసెంబర్ 6వ తేదీ వర్ధంతి రోజున ఉచితంగా అనుమతించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

జీవో 21ని రద్దు చేయాలి : ప్రభుత్వానికి దోనేపూడి శంకర్ డిమాండ్

విశాలాంధ్ర-వత్సవాయి: మండలంలోని గట్టు భీమవరం గ్రామంలో ఏఐటియుసి ఆటో వర్కర్స్ యూనియన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు స్కీం ప్రవేశపెట్టడంతో ఆటోల చక్రాలకు బంధనాలు పడ్డాయని, ఆటో వాలాలు గిరాకీ లేక రోడ్డునపడ్డాని అన్నారు. ఓ వైపు ఇంటి అద్దె, మరోవైపు నిత్యావసర ధరలు మొన్నటి వరకు వారిని వెంటాడితే ఉపాధి లేక ఇల్లు గడవడమే గండంగా మారిందని, వారికి తమ పిల్లల స్కూల్ ఫీజులు కంటి మీద కునుకులేకుండా చేస్తుంది. బతకడం కోసం ఇప్పటికే నానాయాతన పడుతున్న ఆటో అన్నలు ఉపాధి లేక తల్లడిల్లుతున్నారని అన్నారు. ఏఐటీయూసీ నేతృత్వంలో ఏర్పాటు చేసుకున్న ఆటో వర్కర్స్ యూనియన్ సంఘానికి అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తానని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ పేర్కొన్నారు. ఆటో యూనియన్ అధ్యక్షుడిగా షేక్ గాలిషా ఉప అధ్యక్షుడిగా అబ్దుల్ ఖాన్, కార్యదర్శులుగా నిర్మలబాబు చిరంజీవి కోశాధికారిగా పూర్ణచంద్రరావు, కమిటీ నంబర్లుగా హుసేన్ రోషయ్య, రమేష్, ఖాసీం, శివకృష్ణ శ్రీనులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్యాగరాజు, ఏఐటీయూసీ జగ్గయ్యపేట నియోజకవర్గం నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు పట్టణ కార్యదర్శి మెటికల శ్రీను, సహాయ కార్యదర్శి అసదుల్లా, మాజీ పట్టణ కార్యదర్శి నంబూరు చలపతిరావు సీపీఐ శ్రేణులు పాల్గొన్నారు.

కంచికచర్లలో మహిళకు స్క్రబ్ టైఫస్ వ్యాధి నిర్ధారణ

విశాలాంధ్ర -కంచికచర్ల : ఏపీలో కొత్త రకం స్క్రబ్ టైఫస్ వ్యాధి సంచలన సృష్టిస్తోంది. స్క్రబ్ టైఫస్ లక్షణాలతో ఇద్దరిని గుర్తించగా మరొకరు చికిత్స పొందుతున్నట్టు తెలుస్తుంది. కంచికచర్లలో కూడా స్క్రబ్ టైఫస్ వ్యాధి లక్షణాలు సోకిన మహిళ విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఇందిరా కాలనీకి చెందిన కృష్ణవేణి 3వ తేదీన విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో జ్వరం వచ్చిందని చేరింది. ఆమెకు 5న పరీక్షల నిర్వహించగా స్క్రబ్ టైఫస్ వ్యాధి సోకినట్లు గుర్తించి కంచికచర్ల వైద్య, పంచాయతీ అధికారులకు సమాచారం అందించటంతో అప్రమత్తమై పలు రక్షణ చర్యలు చేపట్టారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

సీపీఐ సీనియర్ నాయకులు సింహాచలం మృతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ జి.సింహాచలం(77) శనివారం ఉదయం ఆకస్మికంగా తన ఇంటి వద్ద మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారులు, సింహాచలం 60 ఏళ్లుగా కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తున్నారు,తల్లి చిట్టెమ్మ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ తమ్మిన పోతరాజు స్ఫూర్తితో అండిమాని బ్రహ్మయ్య నాయకత్వంలో నాడు యువజన సమాఖ్యలో చేరి కార్యక్రమాలలో చురుకైన పాత్ర వహించారు. యువజన సమాఖ్య నాయకుడిగా అనేక మంది యువకులను పార్టీ వైపు ఆకర్షితులైనట్లుగా తన వంతు పాత్ర నిర్వహించారు. కళలపట్ల మక్కువతో ప్రజానాట్యమండలిలో చేరి అనేక నాటికలలో పాత్రలు వేసి మెప్పించారు. అండిమాని బ్రహ్మయ్య నాయకత్వంలో విద్యాధరపురం,భవానిపురం ప్రాంతాలలో పార్టీ విస్తరణకు ఎనలేని చేశారు.నాటి రెండో డివిజన్ పార్టీ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారు. అండమాని బ్రహ్మయ్య నాటి పురపాలక సంఘంలో కౌన్సిలర్‌గా, అనంతరం విజయవాడ నగరపాల సంస్థగా రూపాంతరమైన తర్వాత కార్పొరేటర్‌గా బ్రహ్మయ్య గెలుపులోనే కాదు గెలిచిన తర్వాత ఈ ప్రాంత అభివృద్ధిలో బ్రహ్మయ్య కృషి బ్రహ్మయ్య ప్రత్యక్ష కృషి సింహాచలం పాత్ర గణనీయమైనది, మరణవార్త తెలియగానే కుమ్మరిపాలెం సెంటర్లో తన ఇంటి వద్ద ఉంచిన భౌతికాయంపై నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఎర్రజెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఘటించిన వారు జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దుర్గా భవాని, నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు,నక్కా వీరభద్ర రావు, తాడి పైడియ్య, కొట్టు రమణారావు, డి.వి.రమణబాబు, కంచర్ల నాగేశ్వరరావు, పల్లా దుర్గాంబ, టి.పూర్ణయ్య, మహిళా సమాఖ్య నాయకులు డి. రమణమ్మ, అనసూయ, పి.తవుడమ్మ, అండిమాని నాగమణి,నాంచారమ్మ, దబ్బాల దుర్గ, సామ్రాజ్యం, పేర్ల లక్ష్మీ, షైనీ, టీడీపీ నాయకులు సారిపల్లి రాధాకృష్ణ, జి.హరిబాబు, పిచ్చయ్య, ఎస్కే నజీరు, శర్మ, జానీ తదితరులు నివాళులర్పించారు.

అంబేద్కర్ రాసిన రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర -విజయవాడ: డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు కోరారు. అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భముగా పార్టీ నగర సమితి ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి జి కోటేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరచిన స్వేచ్ఛ, సమానత్వాన్ని కాపాడుతాము అని రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికార పీటలు ఎక్కినా పాలకులు నేడు అదే రాజ్యాంగాన్ని తమ మతతత్వ చాందస విధానాలతో మను స్మృతి ఆధారముగా రాజ్యాంగాన్నే మార్చాలని ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. పాలకులు అడవుల్లో అటవీ సంపదను కాపాడుకొంటూ, గిరిజన, ఆదివాసీల హక్కుల కోసం పోరాడుతున్నా వారిని ఆపరేషన్ కగార్ పేరుతో తీవ్రవాదుల మాదిరిగా ఎన్కౌంటర్ ల పేరుతో చంపి దేశ సహజ సంపదను గంపగుత్తగా అంబానీ, ఆదానీలకు దోచిపెడుతున్నారని పేర్కొన్నారు. స్వతంత్రం సిద్ధించి ఇన్ని రోజులైనప్పటికీ ఈ రోజుకి దళితులు, వెనుకబడిన, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ వర్గాలపై రోజు దాడులు జరుగుతున్నప్పటికీ పాలకులు విభజించు, పాలించు పద్ధతిలో కులాల మధ్య, మతాల మధ్య వైషమ్యాలను సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రాజ్యాంగ లక్ష్యాలు నేటికీ 80 శాతం ప్రజలకు అందటంలేదు అని భారత రాజ్యాంగమే దేశ మనుగడకు ప్రాణాధారం అటువంటి రాజ్యాంగాన్ని పరిరక్షించుకున్నప్పుడే అంబేద్కర్ కలలు కన్న సమసమాజ స్థాపన సాధ్యం అవుతుందని ఆదిశగా ప్రతి ఒక్క కార్యకర్త పాటు పడాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య, కొట్టు రమణారావు, అప్పూరుబోతు రాము, తూనం వీరయ్య, సింగరాజు సాంబశివరావు, దోనేపూడి సూరిబాబు, కె ఆర్‌అంజనేయులు, మూలి శివన్నారాయణ, గంధవరపు వెంకట్రావు, ఆకుల యేసు,డి పుష్పావతి, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి : బుట్టి రాయప్ప

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అంబేద్కర్ భారతీయులందరి అభివృద్ధికి బాటలు వేసే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించారని దేశ ప్రజలు సమైక్యంగా జీవించాలని ఆశించారని ఆయన ఆశయ సాధనే ప్రతి ఒక్కరి కర్తవ్యం కావాలని మాజీ కార్పొరేటర్ బుట్టి రాయప్ప అన్నారు. రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా స్థానిక 34వ డివిజన్ సీపీఐ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 34వ డివిజన్ సీపీఐ కార్యదర్శి కాళ్ళ చిన్నప్ప, సహాయ కార్యదర్శి దొడ్డా కుమార్, మహిళా నాయకురాలు సిహెచ్. వేలంగణమ్మ, జీ.దానమ్మ, జి.ప్రసాద్, విజయరాజ్, సిహెచ్.మారయ్య, వెంకటేశ్వరరావు, పౌలస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మిరెడ్డిగూడెం సచివాలయం ఎంపీడీఓ తనిఖీ

విశాలాంధ్ర-గంపలగూడెం : అమ్మిరెడ్డి గూడెం సచివాలయాన్ని ఎంపీడీఓ టీ. సరస్వతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది రోజుకు రెండు సార్లు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని, కార్యాలయనిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని ఆమె సూచించారు. స్క్రూప్ టైఫస్ వైరస్ ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా రోడ్ల వెంబడి గడ్డి మందు స్ప్రే చేయాలనీ, మురుగు నీరు ప్రవాహానికి కారణం గ్రామ ప్రజలు వారి నివాసాల వద్ద పంచాయితీ టాప్ లు ఆపుచేయకుపోవడం వల్ల సిల్ట్ పేరుకుపోయి డ్రైన్ వాటర్ ఓవర్ ఫ్లో అవుతుందని గమనించి 10 కి పైగా నివాస గృహాలు పరిశీలించి ఇంటి యజమానులకు పంచాయితీ టాప్ల పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదని టాప్‌కు తలలు కట్టకపోవడంతో మెరకలో నివసించే వారికి నీరు సరిగా అందడం లేదని, ఈ విధంగా చేయడంతో మురుగు నీరు చేరడమే కాకుండా గ్రామానికి నీరు సరిపోక ఇబ్బంది పడే అవకాశం ఉంది కాబట్టి గ్రామ ప్రజలు అందరూ కూడా పైపులకు తలలు ఏర్పాటు చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : అణగారిన వర్గాల సాధికారతకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వైసిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నత్తా యోనా రాజు అధ్వర్యంలో సభ నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అవినాష్ మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ గొప్పతనం అతని బహుముఖ ప్రతిభలో ఉన్నదన్నారు. అనంతరం పేదలకు పండ్లు,బట్టలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యనాయకుల కాపుదేసి రాజేష్ (బుడ్డి),అబ్బి నాయుడు,బర్రె రాము,బోడ ప్రేమ్,చెంబోది ప్రతాప్, సంపత్, హరీష్ ఉమ్మడి ధనరాజ్ పాల్గొన్నారు.

నెమలి శ్రీ వేణుగోపాల స్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-గంపలగూడెం : నెమలి శ్రీ వేణుగోపాలస్వామి గారి దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు సెప్టెంబర్ తొమ్మిదవ తేదీ నుంచి నేటి వరకు 18 లక్షల 20వేల 48 రూపాయలు, బంగారం 10 గ్రాముల 880 మిల్లి గ్రాములు వెండి ఒక కేజీ 778 గ్రాముల 448 మిల్లీగ్రాములు 26 యూఎస్ఏ డాలర్లు వచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వాణా అధికారిని నేల సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాఖ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి షణ్ముగం, దేవాదాయ శాఖ అధికారిని కే అనురాధ, దేవస్థానం కమిటీ చైర్మన్మావూరి .శశిరేఖ ,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర, రెడ్డిగూడెం : ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు పదవ తరగతి తుది పరీక్షగా ఉందని ఎంఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక నారాయణ పాఠశాలలో శనివారం పదవ తరగతి విద్యార్థులతో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదల, సమయాన్ని సద్వినియోగం చేసుకోవటం ద్వారా పదవ తరగతి పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో పరీక్షల పట్ల ఉన్న భయాందోళన దూరం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర, రెడ్డిగూడెం : డా.బిఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వడియరాజుల (వడ్డెర)సంఘం మండల గౌరవాధ్యక్షుడు డి.లక్ష్మీపతి మాట్లాడుతూ, ప్రతి భారతీయునికి సమానహక్కులు కల్పిస్తూ రాజ్యాంగాన్ని రచించిన డా.బిఆర్. అంబేద్కర్ విధానాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ మండల అధ్యక్షుడు చాట్ల విజయకుమార్, సభ్యులు పత్తిపాటి పాల్ ఇమ్మాన్యుయల్, సుష్మా షారోన్ తదితరులు పాల్గొన్నారు.

19వ డివిజన్‌లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థిక శాస్త్రవేత్త, ప్రముఖ భారత న్యాయవాది అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి శనివారం 19 డివిజన్‌లో ఘనంగా జరిగింది. వైసీపీ నాయకులు చింత వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి ఎండీ రయిస్ నాహీద్, 19 డివిజన్ కార్పొరేటర్ రెహానా నాహీద్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్థానిక నాయకులు ఈద ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జంతు ప్రేమికులతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు వీఎంసీ ప్రజారోగ్యం అధికారుల ఆధ్వర్యంలో శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో జంతు ప్రేమికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు వీధి కుక్కలకు ప్రత్యేకంగా ఆహారం పెట్టే ప్రదేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరిస్తూ వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, వాక్సినేషన్లు వేయటంతో పాటు నగరంలోని ఆసుపత్రులు, విద్యాసంస్థలు వారి ప్రాంగణంలో వీధి కుక్కలు రాకుండా కంచెను ఏర్పాటు చేసుకుని, వారే ప్రత్యేకంగా ఒక నోడల్ ఆఫీసర్‌తో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండేలా చర్యలు తీసుకోవాలని నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్‌పీసీఏ సభ్యులు వెంకటేశ్వరరావు, జంతు ప్రేమికులు, పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కొండారెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : వైఎస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ తూర్పు నియోజక వర్గానికి చెందిన తాటిపత్రి కొండారెడ్డిని పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించినట్లు ఆయన తెలిపారు. ఆయన ప్రస్తుతం విజయవాడలోని కృష్ణలంక 22వ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా ఉన్నారు. డివిజన్ స్థాయిలో ప్రతి ఒక్కరినీ కలుపుకుపోయే ఆయన పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవా కార్యక్రమాల ద్వారా సుపరిచితుడుగా గుర్తింపు పొందిన ఆయన్ను పార్టీ రాష్ట్ర నాయక్తం గుర్తించి రాష్ట్ర స్థాయిలో జాయింట్ సెక్రటరీగా నియమించింది. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తాను చేస్తున్న కృషిని గుర్తించి రాష్ట్ర స్థాయిలో జాయింట్ సెక్రటరీగా నియమించి తనపై మరింత బాధ్యతను పెంచిందని, దాన్ని వమ్ము చేయకుండా అందరినీ కలుపుకుపోతూ నిరంతం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలి

విశాలాంధ్ర, విస్సన్నపేట : గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని చంద్రుపట్ల తండా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న పంచాయతీ భవనానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. సమావేశంలో ఆయనతోపాటు డ్వామా పీడీ ఎ.రాము, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి, ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు, పంచాయతీరాజ్ డీఈఈ లక్ష్మణరావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు బాణావతు బాలు, కొర్ర భజన తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కలిగిన వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రైలులో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి 50 వేలు విలువ గల 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని ప్రభుత్వ రైల్వే ఇన్‌స్పెక్టర్ (జి.ఆర్.పి) జెవి.రమణ తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ప్రకారం రోజువార తనిఖీల్లో భాగంగా జీఆర్‌పి,ఆర్‌ఫిఎఫ్ సిబ్బంది శనివారం ఉదయం తనిఖీలు చేస్తుండగా భువనేశ్వర్ నుండి ముంబై వెళ్ళుతున్న కొణార్క్ ఎక్స్‌ప్రెస్ నుండి ఒక వ్యక్తి నల్లరంగు ట్రాలీ బ్యాగ్స్‌తో అనుమానస్పదంగా ఉండటం చూసి అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా బెండల్స్ ద్వారా 5 కిలోల గంజాయి లభించిందన్నారు.నిందుతుడిని విచారణ చేయగా రాజస్థాన్ రాష్టానికి చెందిన ఆకాష్(24) కట్టమంజిల్ ప్రాంతాల్లో గంజాయి కోనుగోలు చేసి అధిక ధరలకు విక్రయించటానికి తీసుకువెళ్ళుతున్నట్లు విచారణలో తెలిపారన్నారు.నిందుతుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు సిఐ తెలిఆరు. ఈ తనిఖీల్లో ఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

డిజిటల్ మోసాలపై అప్రమత్తం : జ్యోతిర్మయి

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : డిజిటల్ అరెస్టుల పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వెంకట జ్యోతిర్మయి సూచించారు. బెంజ్ సర్కిల్ సమీపంలోని ఒక కళ్యాణ మండపంలో జరిగిన ఆసరా ఏడవ జాతీయ సమ్మిట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆధునిక యుగంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. డిజిటల్ అరెస్టుల పేరుతో మోసాలు జరుగుతున్నప్పటికీ డిజిటల్ అరెస్టులు అనే వ్యవస్థ అసలు లేదని అన్నారు. వినియోగదారులకు సేవలు అందించడంలో న్యాయస్థానాలు సత్వర న్యాయం కల్పించేలా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం సుప్రీంకోర్టు న్యాయవాది, అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్‌నెస్ ప్రతినిధి హబీబ్ సుల్తాన్ మాట్లాడుతూ, ఏడవ జాతీయ సమ్మిట్‌కు దేశం నలుమూలల నుంచి ప్రతినిధులు రావడం ఆనందంగా ఉందన్నారు. తమ సంస్థలో అడ్వకేట్స్ తో పాటు నాన్ అడ్వకేట్స్ కూడా సభ్యులుగా ఉన్నారని, 2300 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, తొమ్మిది రాష్ట్రాల్లో వెయ్యికి పైగా వాలంటీర్లు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ నేషనల్ కోఆర్డినేటర్ క్రిష్టి, ఢిల్లీ స్టేట్ ప్రెసిడెంట్ రాహుల్ సౌధాన్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు వరుడు నాగరాజు సహా పలు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డును శుభ్రం చేసిన విద్యార్థులు

విశాలాంధ్ర, విస్సన్నపేట : స్థానిక వికాస్ కళాశాల విద్యార్థులు శనివారం స్వచ్ఛందం శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగంలోని ఒకటి, రెండు యూనిట్ల విద్యార్థులు సంయుక్తంగా ఈ పనులు చేపట్టారు. విస్సన్నపేట-పుట్రేల ప్రధాన రహదారి నుంచి వ్యవసాయ భూములకు వెళ్లే అంతర్గత రహదారిని ఎంపిక చేసి, ఈ కార్యక్రమం చేపట్టినట్లు వికాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎన్.నర్సిరెడ్డి తెలిపారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఆర్.కొండలరావు, అధ్యాపకులు ఆర్‌విఎస్.నారాయణ పర్యవేక్షించారు.

అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ భీంరావు రాంజీ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజయవాడ గురునానాక్ నగర్‌లోని కార్యాలయంలో నిర్వహించారు.

అంబేద్కర్ చిత్రపటానికి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కళాక్షేత్రం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుర్రం రామారావు, బేతాల సుదర్శనం, వంజ జాన్ పిల్లి రాజు, డాక్టర్ తారకప్రసాద్, ఉప్పులేటి నేతాజి, టీ.వెంకటేష్ తదితరులు నివాళులర్పించారు.

ప్రకటన

నా క్లయింటు ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, అజిత్‌సింగ్ నగర్, డోరు నెం. 42-10-11/2రు కాపురస్తులు **(లేటు) రావూరి రాములు గారి కుమారుడు రావూరి రవిచంద్ర గారి** యొక్క సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా... నా క్లయింటు **ది.04-12-2025వ** తేదీన ఇంటివద్దనుండి పాయకాపురం, వెజిటబుల్ మార్కెటు వద్ద జిరాక్స్ తీయు నిమిత్తము అతనికి చెందిన దస్తావేజులు అనగా అతని తల్లి గారైన **రావూరి సత్యవతి గారి** పేరున గల ఇంటియొక్క ఒరిజినల్ దస్తావేజు మరియు దానికి సంబంధించిన 3 లింకు దస్తావేజులు అనగా **దాక్యుమెంటు నెం. 14729/2022, తేదీ:28-11-2022** (యస్.ఆర్.ఒ. గాంధీనగర్), **దాక్యుమెంటు నెం.11139/ 2014, తేదీ: 26-9-2014, దాక్యుమెంటు నెం.2302/ 2010, తేదీ 6-5-2010 మరియు దాక్యుమెంటు నెం. 2527/2009, తేదీ 14-7-2009** పోయినవి. కనుక ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు దస్తావేజు ఎవ్వరికైననూ దొరికినచో నాకుగాని నా క్లయింటుకు గాని అప్పచెప్పవలెను. అంతేగాని సదరు దస్తావేజు రీత్యా జరిగే ఎటువంటి లావాదేవీలు, అన్యాక్రాంతములు నా క్లయింటుకు గాని షెడ్యూలు ఆస్తిని గాని ఏ విధముగానైననూ బ్లైండ్ చేయజాలవనిన్నీ మరియు నా క్లయింట్ చట్టరీత్యా తీసుకొనబోయే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యత వహించవలసి యుంటుందని ముందుగా తెలియజేయడమైనది.

షెడ్యూలు : ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ, అజిత్ సింగ్‌నగర్లో గల ఆస్తికి ఆర్.యస్. నెం.17/1రు, బ్లాకు నెం.61, మున్సిపల్ వార్డు నెం.16 ఎ, ప్లాటు నెం. 1539 పార్టు, అసెస్మెంటు నెం.1073056991రు, డోరు నెం. 42- 10 - 11/2రు దాఖలా స్థిరాస్తి చ.గ.66-66లు స్థలము అందలి ఎ.సి.సి. రేకుల యింటికి **హద్దులు: తూర్పు:** ప్లాటు నెం. 1541 దాఖలా ఆస్తి, **దక్షిణం:** ప్లాటు నెం. 1539 దాఖలా ఆస్తి మున్సిపల్ రోడ్డు, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం :** ప్లాటు నెం. 1539 ఎ పార్టు దాఖలా ఆస్తి.

కొల్లు కృష్ణ కిషోర్ కుమార్, బి.ఎస్.సి. బి.ఎల్.
న్యాయవాది- నోటరీ,
గాంధీనగర్, విజయవాడ-3,
ఫోన్స్: 9849183148, 8919630195
విజయవాడ, ది.06-12-2025

రూ.32 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణం

విశాలాంధ్ర-ఏ కొండూరు : రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన భవనాలు ఉండాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం నూతన పంచాయతీ భవనాలను మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. ఏ కొండూరు మండలం గోపాలపురం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఆయన సంబంధిత అధికారులతో కలిసి శనివారం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో గోపాలపురం గ్రామం తో పాటు కీస్య తండా, మత్రియ తండా గ్రామాలకు కూడా నూతన పంచాయతీ భవనాలకు అనుమతులు వచ్చాయని తెలిపారు. కిడ్నీ వ్యాధిని ఈ మండలంలో లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. భవనానికి భూమిని విరాళంగా ఇచ్చిన దాతలను ఎమ్మెల్యే ఆలింగనం చేసుకొని, వారికి వస్త్రాలను బహుకరించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌ఆర్డిఎస్ అర్సపల్లి రాము డిపిఓ లావణ్య టీ బాపిరెడ్డి తహసిల్దార్ టీ లక్ష్మి ఎంపీడీవో బి శ్రీనివాసరావు ఏపిఎం యెహోషువ ఏపీవో అనురాధ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వి మునియా తెదేపా సీనియర్ నాయకులు గద్దె కృష్ణారెడ్డి సర్పంచ్ కోలా శీను, సచివాలయ కార్యదర్శి సిహెచ్ అంజనాదేవి సంబంధిత శాఖ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

ఆకట్టుకున్న వివా విద్యార్థుల 'ప్రాజెక్ట్ ఎక్స్‌పో'

విశాలాంధ్ర-పెదకాకాని : వివా ది స్కూల్‌లో 6 నుంచి 9వ తం`గతి విద్యార్థులు నిర్వహించిన ప్రాజెక్ట్ ఎక్స్‌పో విశేషంగా ఆకట్టు కుంది. పేరెంట్స్ టీచర్ మీటింగ్ సందర్భంగా నిర్వహించిన ఈ ఎక్స్‌పోలో విద్యార్థులు వారి అభ్యసించిన అంశాలను ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శించారు. విభిన్న రీతిలో అన్ని సబ్జెక్టులలో విద్యార్థులు ప్రాజెక్టులను రూపొందించి వారి తల్లిదండ్రులకు వివరించారు. మ్యాథ్స్ సబ్జెక్టులో ఐఐటీ స్థాయి పజిల్స్, ఫిజిక్స్‌లో సౌండ్ వేవ్స్, సోషల్ సబ్జెక్ట్ నమూనాలు, తెలుగు భాషలో రామాయణ భాగవత ఇతిహాసాలు, ఇంగ్లీష్ హిందీ తెలుగు లాంగ్వేజ్‌లో బ్రెయిన్ మెమొరీ పవర్ గేమ్స్, ఫిజిక్స్ విభాగంలో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ప్రాజెక్టు ఎక్స్ పోలో పాల్గొన్న తల్లిదండ్రులు విద్యార్థుల ప్రగతిని వీక్షించి ఆనందం వ్యక్తం చేశారు. వివా డైరెక్టర్ ఎల్‌టీ కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సిహెచ్ సరళ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జ్యోతి మెటిల్డా, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విట్ విశ్వవిద్యాలయంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-తుళ్లూరు : విట్ గ్రూప్ వ్యవస్థాపకుడు, ఛాన్స లర్ డాక్టర్ జి.విశ్వనాథన్ 87వ జయంతి సందర్భంగా విట్-ఏపీ విశ్వవిద్యాలయం శనివారం తన క్యాంపస్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. గుంటూరులోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని సమాజ ఆరోగ్య అవసరాల దృష్ట్యా సాగించారు. ఈ శిబిరాన్ని విట్ వైస్ ఛాన్సలర్(ఇన్-ఛార్జ్) డాక్టర్ పి.అరుల్మోళివర్మన్, గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి వైస్ ప్రిన్సిపాల్, పాథాలజీ, బ్లడ్ బ్యాంక్ హెడ్ డాక్టర్ బి.శ్రీధర్ సంయుక్తంగా ప్రారంభించారు. రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ ఇంద్రగంటి శర్మ, విద్యార్థి సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఖదీర్ పాషా పాల్గొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సహా దాదాపు 500 మంది రక్తదానంలో పాల్గొన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: వార్డ్ సచివాలయ కార్యదర్శులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం కృష్ణబాబు కాలనీ, కెవిపీ కాలనీ, నల్లపాడుల్లోని పలు ప్రాంతాలను పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం వంటి సమస్యలను స్థానికంగానే కార్యదర్శులు ఎప్పటికప్పుడు పరిష్కారంకు చర్యలు తీసుకోవాలన్నారు. నగర ప్రజలు ఇంటి వద్ద నుండే పురపాలక సేవలను పొందేలా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పురమిత్ర, మన మిత్రలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్గించాలన్నారు. పర్యటనలో డిఈఈ వెంకటరమణ, ఎస్ఎస్ ఐజాక్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పిల్లల రక్షణకు కలిసికట్టుగా ఉండాలి: రాజకుమారి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పిల్లలను రక్షించుకోవటంలో కుటుంబం, స్కూల్స్, కాలేజీలు, సమాజం అందరూ కలిసి కట్టుగా ఉండాలని స్త్రీల వైద్య నిపుణురాలు, అహల్య ట్రస్ట్ డైరెక్టర్ డాక్టర్ శనక్కాయల రాజకుమారి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సెయింట్ జోసఫ్ జనరల్ హాస్పిటల్‌లో 'మహిళలపై జరుగుతున్న డిజిటల్ హింస'పై జరుగుతున్న అవగాహన కార్యక్రమం శనివారం 16వ రోజు విద్యా ఫౌండేషన్ ట్రస్ట్ గుంటూరు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రాజకుమారి, ఉమెన్ డెవలప్‌మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ లా హెచ్ఓడీలు హాజరై విద్యార్థినీలు, మహిళలపై జరుగుతున్న డిజిటల్ హింసపై కీలకమైన విషయాలు తెలియజేశారు. అలాగే మహిళలు, డిజిటల్ స్పేస్‌లో ఎదుర్కొంటున్న ప్రమాదాలు, వాటి నివారణపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ రోజారాణి, సెయింట్ జోసఫ్ జనరల్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓబీసీ ఉద్యమ కెరటం సాయి ఈశ్వరాచారి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఓబీసీల ఉద్యమ కెరటం సాయి ఈశ్వరాచారి అని విశ్వ బ్రాహ్మణ సంఘం, విశ్వ బ్రాహణ స్వర్ణకార సంఘం నాయకులు కొనియాడారు. తెలంగాణలో బీసీల ఓట్లతో గద్దెనెక్కి మాట తప్పి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని మాట ఇచ్చి తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయి ఈశ్వరాచారి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ మేరకు శనివారం గంటలమ్మ చెట్టు వీధిలో ఆయనకు నివాళులర్పించారు. అనంతరం విశ్వ బ్రాహ్మణ సంఘం, విశ్వ బ్రాహణ స్వర్ణకార సంఘం నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ మాయమాటలకు తెలంగాణలో బీసీ నాయకుడు శ్రీకాంత్ ఆచారి మరణించిన విధంగా గుంటూరులో మరో బీసీ ఉద్యమ కెరటం సాయి ఈశ్వరాచారి నేలకొరిగారని ఆవేదన వ్యక్తంచేశారు. సాయి ఈశ్వరాచారికి నివాళులర్పించిన వారిలో ఆంధ్రప్రదేశ్ విశ్వ బ్రాహ్మణ సంఘం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరువళ్ళూరి వెంకట రమణ విశ్వకర్మ, గుంటూరు పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు శంబాన వీరభద్రాచారి విశ్వకర్మ, గుంటూరు తూర్పు నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి కొట్టాడ కిరణ్, టీడీపీ పార్లమెంట్ విశ్వ బ్రాహ్మణ సాధికారిక కన్వీనర్ జంపని నాగేశ్వరరావు, పదిరా ఈశ్వరచారి, సూరిబాబు, నాగమయ్య, సుధీర్, దుర్గాప్రసాద్, శివ ప్రసాద్, లావేటి శంకు శేఖర్, బ్రహ్మం, విశ్వ బ్రాహ్మణ సభ్యులు ఉన్నారు.

అంబేద్కర్‌కు నివాళి

విశాలాంధ్ర-తాడేపల్లి : అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఉండవల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు వంగ నరేంద్ర ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జంగాల వెంకటేష్, జ్యోతి బసు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనంతా అరాచకాలు, విధ్వంసమే: లాల్ వజీర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైసీపీ ఐదేళ్ల పాలనంతా అరాచకాలు, విధ్వంసాలు, రాక్షస పాలనే ధ్యేయంగా కొనసాగిందని రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ లాల్ వజీర్ విమర్శించారు. అరండల్‌పేటలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అరాచకాలకు పారిశ్రామికవేత్తలు అమర్ రాజా బ్యాట రీస్, సౌదీ అరేబియా కంపెనీకి చెందిన ఆరామ్ కోలులు గ్రూప్ తదితర కంపెనీలు రాష్ట్రం వదిలి పారిపోయాయన్నారు. విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి 13 లక్షల కోట్ల పెట్టుబడులు రావటంతో వైసీపీ నాయ కులు జీర్ణించుకోలేకపోతు న్నారని అన్నారు. టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ బాజీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎస్ఎం ఇలాహి, షేక్ యాసిన్, షేక్ జాన్ సైదా పాల్గొన్నారు.

A.L. College of Education, Guntur (Co-Education)
(Recognized by NCTE and Affiliated to ANU, Guntur, A.P.)
Lodge Centre, Guntur - 522 002, Ph : 9440155164
M.Ed., Spot Admission Notification - Category A Seats
Application are invited from eligible candidates for the academic year **2025-2026** M.Ed. spot Admission (Category "A" leftover seats).
Application forms are available from College Office. Last date of Submission of applications is **10-12-2025**. Selection will be made as per the APSCHE Guidelines.
Guntur — Sd/- Dr. M. Esther Suneela, Principal
Date: 07-12-2025

ప్రేమ్ సెక్యూరిటీ సర్వీస్ సెంటర్ ప్రారంభించిన మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక శారదా కాలనీ 6వ లైన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రేమ్ సెక్యూరిటీ సర్వీస్ సెంటర్ ను సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాలాద్రి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిన నేపథ్యంలో నిరుద్యోగ యువకులకు మధ్య వయసు గల వారి ఈ సెక్యూరిటీ ఉద్యోగం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రేమ్ సెక్యూరిటీ సర్వీసెస్ ని జిల్లాలోని యువత ఉపాధి కోసం వినియోగించుకోవాలని సూచించారు. ప్రేమ్ మాట్లాడుతూ నిరుద్యోగ ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న యువత, మద్య వయసులు ఉపయోగించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, రామిశెట్టి భాస్కరరావు, మస్తాన్‌రావు, చంద్రశేఖర్, బొట్టు శ్రీనివాసరావు, ఆర్.మోజెస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ, మైనార్టీల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-దుగ్గిరాల: వైసీపీ మైనార్టీ విభాగం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంగళగిరి నియోజకవర్గంలోని దుగ్గిరాల గ్రామానికి చెందిన షేక్ సుభాని నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నేడు ప్రకటన విడుదల చేసింది. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తన నియామకానికి సహకరించిన మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, పార్టీ ఇతర నాయకులకు సుభానీ కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీలు, పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. పలువురు తనను అభినందించినట్లు ఆయన తెలిపారు.

భాషను బతికించుకుంటేనే మనుగడ

విశాలాంధ్ర-తెనాలి : భాషను బతికించుకుంటేనే మనిషికి మనుగడని, భాష సంస్కృతాలే జీవనవిధానానికి ప్రతిబింబాలని పలువురు రాజకీయవేత్తలు, ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేశారు. బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల సాహితీ సాంస్కృతిక మహోత్సవాలు శనివారం ఉదయం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ప్రారంభమయ్యాయి. మండల తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ సాహితీ సాంస్కృతిక మహోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు చందు సుబ్బారావు సభాధ్యక్షత వహించారు. గోపాలకృష్ణ మాట్లాడుతూ మానవతా విలువలను పంచుకునేందుకు గొప్పవారి జీవితచరిత్ర తెలుసుకోవాలన్నారు. శివరామకృష్ణ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు. ముఖ్య అతిధి, అంతరిక్షశాస్త్రవేత్త చందు సాంబశివరావు మాట్లాడుతూ, తెలుగుభాష, సాహిత్యం ఎందుకు అవసరమని కొందరు ప్రజాప్రతినిధులు మాట్లాడడం శోచనీయమన్నారు. భాష ఎందుకు ప్రాధాన్యత సంతరించుకుందో తెలిసినవారు విద్యార్థులకు చెప్పాలన్నారు. వారిని తప్పుదారి పట్టించవద్దని గురువులను, తల్లిదండ్రులను కోరారు. కేంద్ర

తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవంలో వక్తలు

సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత పాపినేని శివశంకర్ మాట్లాడుతూ తెలుగుభాష మాధుర్యం వాటి అచ్చుల్లోనే ఉందన్నారు. తమిళులకు మనం గిట్టకపోయిన త్యాగరాజ కీర్తనలు పాడుకుంటున్నారంటే మన తెలుగుభాష గొప్పదనం తెలుస్తుందన్నారు. తమిళకవి సుబ్రహ్మణ్య భారతి సుందర తెలుగు అని కితాబు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలుగు ఆచార్యులు నారిశెట్టి వెంకటకృష్ణారావు, మొవ్వా సత్యనారాయణ, బొల్లిముంత కృష్ణ, చింతల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మెగా తెలుగుకవి సమ్మేళనం నిర్వహించారు. తన్నీరు శివశంకర్ వి.వెంకట్, భీమేశ్వరప్రసాద్‌లు పర్యవేక్షించారు.

అంబేద్కర్ సేవలు ఎనలేనివి : మేయర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: బడుగు, బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని సేవలు అందించారని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర కొనియాడారు. భారతరత్న అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక లాడ్జి సెంటర్లోని ఆయన విగ్రహానికి మేయర్, కమిషనర్ పులి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, డిప్యూటీ మేయర్ సజీలా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు చెన్నయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మహానటి సావిత్రి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-తాడేపల్లి : మహానటి సావిత్రి తెలుగు సినిమా చరిత్రలో అత్యంత ప్రతిభావంతమైన నటీమణులలో ఒకరని రాష్ట్ర ప్రజా కాపునాడు అధ్యక్షులు ఎర్రంశెట్టి అంజిబాబు అన్నారు. శనివారం సావిత్రి 90వ జయంతి సందర్భంగా తాడేపల్లి ప్రజా కాపునాడు కార్యాలయంలో పట్టణ ప్రజా కాపునాడు అధ్యక్షులు పుల్లెపు భాస్కరరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. తాడేపల్లి ప్రజా కాపునాడు పట్టణ అధ్యక్షులు పుల్లెపు భాస్కరరావు, నాయకులు టంకసాల ఈశ్వర్ నాయుడు, యువత సెక్రటరీ పూడి రమణ, ఆల్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల వెంకటరావు, తాటికొండ నాగు, ట్రెజరీ అడపా నరేష్, ప్రచార కార్యదర్శి నక్క నవీన్ రాజా పాల్గొన్నారు. అనంతరం తాడేపల్లి పట్టణ ప్రజా కాపునాడు కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన పెండ్యాల వెంకటరావుకి అభినందనలు తెలిపారు.

ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు: సీఆర్‌డీఏ

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని అమరావతి ప్రాంతంలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడిలోని ఏపీ సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన 'గ్రీవెన్స్ డే'లో 80 ఫిర్యాదులు స్వీకరించినట్టు సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ ఏ.భార్గవ తేజ తెలిపారు. భూమి వ్యవహారాలు, గ్రామకంఠం సమస్యలు, వీధి పోట్లు, రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి వివిధ సమస్యలపై రాజధాని ప్రాంత ప్రజలు తమ అర్జీలను అదనపు కమిషనర్‌కు అందజేశారు. అందిన ఫిర్యాదులను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సీఆర్‌డీఏలోని వివిధ విభాగాల అధికారులు హాజరై, అర్జీదారులు తెలిపిన పలు ఫిర్యాదులకు అక్కడికక్కడే పరిష్కారాలు చూపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులకు అదనపు కమిషనర్ ఆదేశించారు. ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతున్న గ్రీవెన్స్ డేను రైతులు, ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డైరెక్టర్-ల్యాండ్స్(క్యాపిటల్ సిటీ) వసంతరాయుడు, చీఫ్ ఇంజినీర్ జి.వెంకటేశ్వరరావు, నోడల్ అధికారి పి.జయశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.శేషిరెడ్డి, కేఎస్ భాగ్యరేఖ, పి.పద్మావతి, ఏజీ చిన్ని కృష్ణ, జి.రవీందర్, జి.భీమారావు, బి.సాయి శ్రీనివాస నాయక్, సీఆర్‌డీఏ సామాజిక సంక్షేమ విభాగ బొర్రా శ్రీనివాసరావు, ఎస్టేట్స్ జాయింట్ డైరెక్టర్ వి.డేవిడ్ రాజు, డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగ జోనల్ జాయింట్ డైరెక్టర్ సి.హెచ్. మధుసూధనరావు, తహశీల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

10న ధర్నా జయప్రదం చేయండి: రంగారెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పత్తి కొనుగోళ్లలో ఏర్పాడుతున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సీపీఐ ఆధ్వర్యంలో గుంటూరు లక్ష్మీపురంలోని సీసీఐ కార్యాలయం వద్ద ఈ నెల 10న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సీసీఐ విధించిన నిబంధనలను సడలించి మద్దతు ధరల ప్రకారం పత్తి మొత్తాన్ని కొనుగోలు చేయాలన్నారు. తుఫాన్లు, అధిక వర్షాలు వరదల వలన నష్టపోయిన పత్తి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల భీమా పరిహారం చెల్లించాలని, డాక్టర్ ఎంఎస్ స్వామినాధన్ కమీషన్ సిఫారసుల ప్రకారం కేంద్ర ప్రభుత్వం క్వింటా పత్తికి మద్దతు ధరను రూ.12 వేలుగా నిర్ణయించి కొనుగోలు చేయాలని, పత్తి దిగుమతులపై ఉన్న 11 శాతం సుంకాన్ని రద్దు చేస్తూ జారీ చేసిన జీఓను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చే పత్తికి రవాణా చార్జీలు రాష్ట్ర ప్రభుత్వం భరించాలన్నారు. పత్తి పండించే ప్రాంతాలలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయాలని, సీసీఐ వద్ద నిల్వ ఉన్న సుమారు 2.5 లక్షల బేళ్ళ పత్తిని వెంటనే డిస్పోజల్ చేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం క్వింటా పత్తికి రూ.3 వేలు బోనస్ ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ చేపట్టే ధర్నాలో జిల్లాలోని పత్తి రైతులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

వీవీఐటీయూ విద్యార్థులకు కొలువులు

విశాలాంధ్ర-పెదకాకాని : వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీలో ఎలక్ట్రికల్, మెకానికల్ విభాగా నికి చెందిన 59 మంది విద్యార్థులు రాజకోట్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించు ప్రముఖ బహుళజాతీ సంస్థ 'జ్యోతి సీఎన్‌సీ ఆటోమేషన్ ప్రవేట్ లిమిటెడ్' కంపెనీలో ఉద్యోగ నియామకాలు పొందారని ప్రో-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. కోర్ బ్రాంచిలకు చెందిన మెకానికల్ విద్యార్థులు 35 మంది, ఈఈఈ విభాగానికి చెందిన 24 మంది ఈ నియామకాలు సాధించారని, నియామకాలు పొందిన విద్యార్థులు శిక్షణా సమయంలో రూ.3.6 లక్షల వార్షిక వేతనం పొందనున్నట్లు వివరించారు. అనంతరం నియామకాలు పొందిన విద్యార్థులను ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ ఏ.వెంకటేష్, ప్లేస్‌మెంట్ బృందం అభినందించారు.

అన్ని వర్గాల ప్రజల ఆరాధ్యుడు అంబేద్కర్: సీపీఐ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అన్ని వర్గాల ప్రజల ఆరాధ్యుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, నగర కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్ కొనియాడారు. అట్టడుగు వర్గ ప్రజల అభ్యున్నతికై పోరాడిన యోధుడు అని ప్రశంసించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో లాడ్జిసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అట్టడుగు వర్గంలో పుట్టి కుల వివక్షకు గురికాబడి అనేక బాధలను తట్టుకుని తన లక్ష్యాన్ని మరువక నిరంతరం చేసిన కృషి ఫలితంగానే నేడు ఆయన ప్రపంచ మేధావిగా కీర్తింపబడుతున్నారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళడమే ఆయనకు మనం ఇచ్చే నివాళి అని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు, నగర సహాయ కార్యదర్శి రావుల అంజిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల సత్యనారాయణ, నగర కమిటీ సభ్యులు నూతలపాటి చిన్న, జంగాల చైతన్య, నగర సమితి సభ్యులు జగన్నాథం, ఆకిటి రామచంద్రుడు, గాజుల సురేష్, నారాయణ, బొట్టు శ్రీను తదితరులు పాల్గొని డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అంబేద్కర్ వర్ధంతిని పురస్కరిం చుకొని వీసీకే పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కైలా జయసుధ ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. శనివారం స్థానిక లాడ్జి సెంటర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి వీసీకే పార్టీ ఆధ్వర్యంలో దళిత, బహుజన, ప్రజా సంఘాల నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయసుద మాట్లాడుతూ సమాజ, సమానత్వం, రాజ్యాంగ విలువల కోసం అంబేద్కర్ చూపిన దారి అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కార్యక్రమంలో లీలా కుమారి, ఉగ్గం సాంబశివరావు, తోట కోటేశ్వరరావు, జ్యోతి బాబు, బాల కోటయ్య, సుబ్రహ్మణ్యం, దశరథరామిరెడ్డి, వినయ్ కుమార్, వీసీపే పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘననివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి అంబేద్కర్ సెంటర్ వద్ద శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా సీపీఐ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి 'మనువాద రాజ్యాంగం' దిశగా అడుగులు వేస్తోందని విమర్శించారు. పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ నిర్ణయాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి సందం బ్రహ్మేశ్వరరావు, బాపనపల్లి శ్రీనివాసరావు, ఆకురాతి శ్రీనివాసరావు, బాపనపల్లి వెంకటేశ్వరరావు, గండికోట దుర్గారావు, చేబ్రోలు రంగా, గుర్రంకొండ సత్యానందం, టి.నరేంద్ర, వి.నాగేశ్వరరావు, షేక్ సుభాని పాల్గొన్నారు.

ఆత్మకూరులో: అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పంచాయతీ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ళ చిరంజీవి సహా పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, జాలాది విజయంద్రరావు, నవీన్, పంతగాని మరియదాసు పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ఏఎన్‌యూ)లో జాతీయ దళిత విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి జరిగింది. ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి అఖిల్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు దినిల్‌కుమార్, ప్రకాశ్, సింహాచలం, ఉదయ్, అనిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో: అంబేద్కర్ వర్ధంతి శనివారం తాడేపల్లి ఎంటీఎంసీ కార్యాలయం ముందు అంబేద్కర్, ఏకలవ్య విగ్రహాలకు సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమన్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో షేక్ బాషా, శీలం శ్యామ్ ప్రసాద్, అనిల్ కుమార్, ఎన్.లక్ష్మణ, వి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-పొన్నూరు : భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న మరణించడం దళిత జాతికే కాక యావత్ ప్రజలు ఒక మహో పురుషుడిని ఒక గొప్ప వ్యక్తిని కోల్పోవడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. పొన్నూరు సీపీఐ కార్యాలయం వద్ద శనివారం అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆరేటి మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఓటు హక్కు, పని గంటల హక్కు, మహిళలకు ఓటు హక్కు కల్పించిందన్నారు. సభకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు జంపని గోవిందరాజు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, సత్తిబాబు, వెంకటేష్, బాబురావు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పొన్నూరులో శనివారం ఏఐటీయూసీ అనుబంధ కార్మిక

సంఘాలు నిర్వహించాయి. ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మీనుగా సత్యనారాయణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభలో ఏఐటీయూసీ పొన్నూరు పట్టణ కార్యదర్శి జంపని గోవిందరాజు అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు మాట్లాడుతూ కార్మిక వర్గ హక్కుల కోసం పని గంటల తగ్గింపు కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువరానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కూచిపూడి రత్నబాబు, గుదార వెంకయ్య, బాబురావు, తిరుపతి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పొన్నూరు పట్టణ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గుమ్మడి రోశయ్య, కార్యదర్శి హేబిలైజర్ బాబు, ఉపాధ్యక్షులు పాండురంగారావు, యూనియన్ గౌరవాధ్యక్షులు దేవరకొండ కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఏటుకూరు గ్రంథాలయంలో భారత రాజ్యాంగ పితామహులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ముఖ్యఅతిధిగా హాజరైన ఎన్.రాంబాబు మాట్లాడుతూ ప్రపంచ మేధావుల్లో అంబేద్కర్ ఒకరు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి టి.గిరిధర్ కుమార్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

यूनियन बैंक Union Bank of India
చంద్రమౌళీనగర్ బ్రాంచి (10361)
డి.నెం.4-18-29, జెయస్ఆర్ హైట్స్, జెయస్ఆర్ రోడ్, డాన్‌బాస్కో స్కూల్ ఎదురు, 5వ & 6వ లైన్ల మధ్య, చంద్రమౌళీనగర్, గుంటూరు-7.
ఇ-మెయిల్ : ubin0810363@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తిపై)

రూలు 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చంద్రమౌళీనగర్ బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీత(లు): శ్రీ జయరాజు గద్దల, తండ్రి : ఏలియా, మరియు సహ-ఋణగ్రహీత : శ్రీమతి అపర్ణ గద్దల, భర్త : జయరాజు, ఇద్దరి నివాసము: డోరు నెం.54-7-1886, షాప్ ఎంప్లాయీ కాలనీ, ఆర్‌టిసి కాలనీ దగ్గర, గుంటూరు-522001, గారిని బకాయి సొమ్ము **డి.04-05-2025 నాటికి రూ.25,91,376.88 పై॥ (అక్షరాల ఇరవైఐదు లక్షల తొంభైఒక్క వేల మూడు వందల డెబ్బైఆరు రూపాయలు మరియు పైసలు ఎనభైఎనిమిది మాత్రమే)** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **డి.27-05-2025న** డిమాండు నోటీసు జారీచేయడమైనది.
బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **డి.04-12-2025న స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము **డి.30-09-2025 నాటికి రూ.25,38,269.88 పై॥ (అక్షరాల ఇరవైఐదు లక్షల ముప్పైఎనిమిది వేల రెండు వందల అరవైతొమ్మిది రూపాయలు మరియు పైసలు ఎనభైఎనిమిది మాత్రమే) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చంద్రమౌళీనగర్ బ్రాంచి,** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది. సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తుల వివరములు
గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని సీతారాం నగర్, షాపు ఎంప్లాయీస్ కాలనీ, డోరు నెం.450 నందలి మొత్తం 788.2/9 చ॥గ॥ల విస్తీర్ణములోని **"శ్రీ శివనాగ సాయి రెసిడెన్సీ"**, రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ నందు 3వ అంతస్థులో 1050 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (ఉమ్మడి ఏరియాలు మరియు ఒక కారు పార్కింగ్ ఏరియా కలుపుకొని) కు చెందిన అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు భాగమైన 39.41 చ॥గ॥ల విస్తీర్ణముగల ఫ్లాట్ నెం.404 కు సంబంధించిన యావదాస్తి. **అపార్ట్‌మెంట్‌కు హద్దులు (దస్తావేజు ప్రకారం) : తూర్పు:** తెలాని వెంకటప్పయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **దక్షిణం:** ఫ్లాట్ నెం.6, **పడమర:** 30 అ॥ల వెడల్పుల రోడ్డు, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.9. **ఫ్లాట్‌కు హద్దులు (దస్తావేజు ప్రకారం) : తూర్పు:** ఉమ్మడి మెట్లమార్గం మరియు ఉమ్మడి వరండా, **దక్షిణం:** గ్రౌండ్ లోని ఖాళీ ప్రదేశం, **పడమర:** గ్రౌండ్ లోని ఖాళీ ప్రదేశం అనుకొని మునిసిపల్ రోడ్, **ఉత్తరం:** ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.403 కి మధ్యగల శూన్యాకాశము.
స్థలం : గుంటూరు — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
తేది : 04-12-2025 — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చంద్రమౌళీనగర్ బ్రాంచి, గుంటూరు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-గురజాల: దళిత నాయకులు మాల పాటి రత్నాకర్ అధ్వ ర్యంలో దళిత సంఘాలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ హుస్సేన్, గురజాల నగరపంచాయితి చైర్మన్ షేక్ బడేజాని పాల్గొని ముందుగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం హుస్సేన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని స్మరించుకోవటం అదృష్టంగా భావిస్తున్నానని అని, మన హక్కులకోసం రాజ్యాంగ రచించి అందిచటం ఒక వరం అని, ఈరోజున దేశంలో ప్రతిఒక్కరూ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం స్వాతంత్ర్య అనుభవిస్తున్నమంటే ఆ మహనీయుని త్యాగ ఫలితమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గనిపల్లి శ్యాం, న్యాయవాది కత్తి చలమరాజు, ఎస్బిఐ రిటైర్డ్ మేనేజర్ ముక్తిపూడి వరప్రసాద్, బంకాజయనాన్ కుమార్, కర్ర కోటేశ్వరరావు, సిపిఐ నాయకులు రమణారెడ్డి, నాసర్ సైదా, దళిత నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి, శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించి మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు. 10 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు. తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా జీవి ఆంజనేయులు- లీలావతి దంపతులు అందిస్తున్న సేవ కార్యక్రమం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది దర్శి వెంకటేశ్వరరావు, దిలీప్, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

గొప్ప దార్శనికుడు అంబేద్కర్: మారుతి

విశాలాంధ్ర-వినుకొండ : దేశ ప్రజలకు గొప్ప దార్శ నికుడు దిక్సూచి, ప్రజా హక్కుల ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్ర సాద్ అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ వర్ధంతి సంద ర్భంగా పట్టణంలోని సురేష్ మహల్ రోడ్‌లో గల ఆయన విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని, కులమతవర్గ వర్ణ విచక్షణ లేని సమాజ నిర్మాణం కోసం అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశారని, అత్యంత శక్తివంతమైన రాజ్యాంగాన్ని అందించారని అన్నారు. సీనియర్ న్యాయవాది పిజే లూకా మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని పేద దళిత బహుజన వర్గాలకు న్యాయం కోసం పోరాడా రని అన్నారు. కానీ రాజ్యాంగాన్ని అమలు చేయవల సిన అధినేతలు, పాలకులు పక్కదోవ పట్టిస్తున్నారని, ప్రజాస్వామ్యానికి విఘాతం కల్గిస్తున్నారని, ప్రజా స్వామ్య హక్కుల కోసం రాజ్యాంగ పరిరక్షణ కోసం వామ పక్షాలు అభ్యుదయ భావాలు కలిగిన లౌకిక వాద పార్టీలు కలిసి పోరాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు ఉలవల పూడి రాము, రాయబారం వందనం, పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జునరావు, షేక్ కిషోర్, లాయర్ విజయ్, సుకుమార్ తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశం జయప్రదం చేయండి: ఎస్టీయూ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పల్నాడు జిల్లా 79వ వార్షిక కౌన్సిల్ సమావేశం నర్సరావుపేట పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కాలేజీలో ఆదివారం జరుగుతుందని ఎస్టీయు రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు తెలిపారు, శనివారం చిలకలూరిపేట పట్టణ శాఖ ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావే శంలో మాట్లాడుతూ చిలకలూరిపేట ప్రాంతీయ శాఖలైన ఎడ్లపాడు, నాదెండ్ల, చిలకలూరిపేట మండలం, చిలకలూరిపేట పట్టణం సంబంధించిన ఎస్టీయు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహిస్తా రని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయి శ్రీని వాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరావు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు, పల్నాడు జిల్లాలోని 28 మండలాలు, రెండు పట్టణ శాఖల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా కౌన్సిలర్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలపై చర్చిస్తారని, సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ రూపొందించడం, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకై చర్చించడం జరుగు తుందని తెలిపారు. సమావేశంలో చిలకలూరి పేట ఏరియా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్లన జయప్రకాష్, జిల్లా కౌన్సిలర్లు షేక్ జమీర్ భాష, ఫరీసా పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు చేయించండి: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : ప్రధానమంత్రి ఆవాస్ యోజన - ఎన్టీఆర్ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు ప్రక్రియ సోమవారంతో ముగుస్తుందని వినుకొండ నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు అర్హులైన ప్రతి ఒక్క పేదవానితో దరఖాస్తులు చేయించాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కోరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద ప్రజలకు సొంత ఇల్లు నిర్మించుకు నేందుకు కూటమి ప్రభుత్వం అందరికీ ఇల్లు పథ కాన్ని అమలు చేసి సొంత ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మంజూరు చేస్తుం దని తెలిపారు. అర్హు లైన లబ్ధిదారులకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు నివేషణ స్థలాన్ని కేటాయిస్తుందని తెలిపారు. సొంత ఇల్లు లేని కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 2.50 లక్షల వరకు ప్రభుత్వం సాయం అందిస్తుందని, అర్హులైన పేదలు గ్రామ సచివాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రేషన్ కార్డు లేని వారు కూడా నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసేందుకు సచివాలయాలకు వెళ్లిన సమయంలో దరఖాస్తు ఆన్లైన్ నమోదు చేయమని ఎవరైనా సచివాలయ సిబ్బంది నిరాకరిస్తే వెంటనే తమ దృష్టికి, లేదా చీఫ్ విప్ కార్యాలయం సిబ్బంది దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకొని పెట్టిన దరఖాస్తు నమోదు చేయిస్తారని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రిజర్వేషన్లు, హక్కుల ప్రధాత అంబేద్కర్

విశాలాంధ్ర-రొంపిచర్ల: ప్రపంచ మేధావి, భారతరత్న, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోదార రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. స్థానిక రొంపిచర్ల మండలం నల్ల గార్లపాడులోని అంబేద్కర్ నగర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి మార్గనిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని వివరించారు. దేశంలో అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అమితంగా కృషి చేసిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోదా వజ్రబాబు, గోదా సందీప్ కుమార్, స్వర శివ, సల్లూరి సాగర్ బాబు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-పెదకూరపాడు: భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబే ద్కర్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శనివారం క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగా నికి పునాది వేసిన మహనీయుడి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సమా నత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం అంబేద్కర్ చూపిన మార్గంలోనే కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఆయన స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం అందరూ పనిచేయాలని కోరారు.

దాచేపల్లి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు శనివారం దాచేపల్లిలో నిర్వహించారు. టీటీడీ పాలక మండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి, కూటమి శ్రేణులు, వైఎస్సార్ సీపీ నాయకులు, దళిత సంఘాల నేతలు, పల్నాడు బలహీన వర్గాల ఐక్య వేదిక నాయకులు పలువురు దాచేపల్లి లోని అంబేద్కర్ విగ్రహానికి వేర్వేరుగా పూల మాల వేసి నివాళులర్పించారు.

దాచేపల్లి : దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందరర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వట్టెపు నాగేశ్వరరావు, తగరం ఆనంద్ కుమార్, రాజారావు, కాకుమాను మోజెస్, షేక్ మస్తాన్ వలీ, కోటేశ్వరరావు, మాతంగి సత్యానందం, వేల్పుల కిషోర్, వేల్పుల మహేష్, అబ్రహాం లింకన్, అమర్ దీప్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఎమ్మెల్యే యరపతినేని పరామర్శ

విశాలాంధ్ర - దాచేపల్లి : గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శనివారం దాచేపల్లి వచ్చారు. అనారోగ్యంతో బాధ పడుతున్న పార్టీకి చెందిన పలువురిని పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీతో పాటు వ్యక్తిగతంగా కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం నారాయణ పురంలోని పార్టీ కార్యాల యంలో మీడియాతో మాట్లాడారు. కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కారంపూడి: గ్రామానికి చెందిన మృతుడు మట్టుపల్లి శ్రీనివాసరావు (45) కుటుంబానికి శనివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తరఫున నాయకులు రూ.50 వేల చెక్కును అందజేశారు. అలాగే మృతి సమయంలో జరిగిన మట్టి ఖర్చుల నిమిత్తం మరో రూ.20 వేల రూపాయలు కూడా అందించారు. నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, ఎస్‌పీఆర్ కృష్ణ,బాణావత్ బాలు నాయక్, జానీ బాషా, పవన్ పాల్గొన్నారు.

మృతదేహంతో బంధువుల ఆందోళన

విశాలాంధ్ర-కారంపూడి: గ్రామానికి చెందిన బత్తుల ముసలయ్య(48) గుండెపోటుతో శని వారం మృతి చెందారు. మృతదేహంతో కుటుంబ సభ్యులు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పొలం విషయంలో అధి కారులు న్యాయం చేయకపోవడమే ముసలయ్య మృతికి కారణమని ఆరోపిస్తున్నారు. మృతుడు ముసలయ్య తన పొలాన్ని వేరే వ్యక్తులు ఆక్ర మించి రాళ్లు పాతినట్లు దీనిపై పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని కుటుంబ సభ్యులు వాపోయారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిం చడంతో ముసలయ్య తీవ్ర మనోవేదనకు గురై, చివరకు గుండెపోటుతో మృతి చెందినట్లు వారు తెలిపారు. ముసలయ్య కుటుంబానికి న్యాయం చేయాలని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని, పరిహారం అందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

తహశీల్దార్ కార్యాలయానికి సంబంధం లేదు..

వడ్డెర సామాజిక వర్గానికి చెందిన బత్తుల ముస లయ్య అనే రైతు ఈ నెల 4 తేదీన తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తు మేరకు తహసీల్దారు మరియు సర్వే బృందం రైతు పొలాన్ని పరిశీలించమన్నారు. పరిశీలన సమయంలో రైతు 772-1 సర్వే నంబర్ భూమి కాకుండా 772-3 నంబర్ భూమి ని సాగు చేస్తున్నట్టు గుర్తించడం జరిగిందన్నారు. శనివారం ఉదయం రైతు ఆరోగ్య సమస్యతో ఆస్పత్రికి వెళ్లగా గుండె పోటుతో మృతి చెందాడు. ఆయన మరణానికి కేవలం వైద్య కారణాలే కారణమని, తహసీల్దార్ కార్యాలయం లో జరిగిన పరిశీలనకు లేదా అధికారిక వ్యవహారాలకు ఎలాంటి సంబం ధం లేదని తహసిల్దార్ రామావతు వెంకటేశ్వర్లు నాయక్ స్పష్టం చేశారు.

డిప్యూటీ ఎంపీడీఓగా భీమవరపు సాంబిరెడ్డి

విశాలాంధ్ర - దాచేపల్లి: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 660 మండలాలకు ప్రత్యేక అధికారులను ప్రభు త్వం తాజాగా నియమించింది. డిప్యూటీ ఎంపీ డీఓ పేరుతో ప్రతి మండలానికి ఒకరి చొప్పున పంపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండలాల్లో ఉన్న గ్రామ, వార్డు సచివాలయాలపై మాత్రమే (జీ ఎస్ - డబ్ల్యూ ఎస్) వీరంతా అధి కారులుగా చలామణి అవుతారు. అయితే వీరికి మండల పరిషత్ కార్యాలయాల్లో ఉన్న ఈఓపీఆర్డీ (డిప్యూటీ ఎంపీడీఓ) అధి కారాలతో సంబంధం లేదు. వీరు కేవలం ఎప్పటి మాదిరిగానే గ్రామ పంచా యతీలను పర్యవేక్షిస్తారు. ఈ విధంగా వచ్చిన అధికా రులు అన్ని మండలాల్లో బాధ్యతలు తీసుకుం టున్నారు. తాజాగా భీమవరపు సాంబిరెడ్డి శని వారం దాచేపల్లి వచ్చి మండల పరిషత్ కార్యాల యంలో బాధ్యతలు తీసుకొని ఎంపీడీఓ ఉల్లం గుల వెంకటేశ్వరరావుకు రిపోర్టు చేశారు. తుళ్ళూ రు మండలం ఐనవోలు పంచాయతీ కార్యదర్శిగా చేస్తున్న సాంబిరెడ్డికి పదోన్నతి లభించింది. దాచేపల్లి మండలంలో గ్రామ, వార్డు సచివాల యాల విభాగానికి డిప్యూటీ ఎంపీడీఓగా ప్రభు త్వం నియమించడంతో తాజాగా వచ్చి విధుల్లో చేరారు. కార్యాలయ సిబ్బంది అభినందించారు.

గ్రామ సచివాలయాలకు ప్రత్యేక అధికారులు

పరకామణి చోరీపై వ్యాఖ్యలు.. జగన్ నేరప్రవృత్తికి నిదర్శనం : ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచీ ప్రభుత్వ విధానాలు.. చంద్రబాబు పాలనని ఆడిపోసు కుంటున్న జగన్.. 60 సెకన్లకు(నిమిషానికి) 60 అబద్ధాలు చెబుతున్నాడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రెస్ మీట్ల పేరుతో తన దురభిప్రాయాలు, దుర్లక్షణాల్ని ప్రజలపై రుద్దుతూ ప్రజాభీష్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ యువత.. విద్యార్థుల ఆశలు నెరవేరుస్తామని, వారి భవిష్యత్ కలల సాకారానికి తాము రెక్కలు అందిస్తామంటుంటే... జగన్ మాత్రం నేరస్తులు, దొంగలు.. దోపిడీదారులు. గంజాయి బ్యాచ్ హక్కులు. స్వేచ్ఛకోసం వెంపర్లాడటం నిజంగా సిగ్గుచేటన్నారు. . పరకామణి చోరీ చాలా చిన్నదని, దాన్ని ప్రభుత్వం పెద్దదిగా చూపుతోందన్న జగన్ వ్యాఖ్యలు ఆయనలోని నేరప్రవృత్తికి, హిందూత్వంపై తనలో గూడుకట్టుకున్న చులకనభావానికి నిదర్శనమన్నారు.

ఘనంగా అంబేద్కర్‌కు నివాళి

విశాలాంధ్ర-రెంటచింతల : అంబేద్కర్ వర్ధంతి వేడుక శనివారం రెంటచింతలలో ఘనంగా జరిగింది. విగ్రహానికి పూలదండ వేసి నివాళి అర్పించారు. వక్తలు అంబేద్కర్ వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, మరియదాస్, జర్రయ్య, ఏలీషా పాల్గొనారు.

వినుకొండలో అంబేద్కర్ వర్ధంతి

మ్మార్పీఎస్ ఆధ్వర్యంలో: అంబేద్కర్ వర్ధంతి వేడుకలను వినుకొండ పట్టణంలో నరసరావుపేట రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్, బూదాల శ్రీనివాసరావు, రాయబారం వందనం, వినుకొండ మార్కెట్ యాడ్ చైర్మన్ మీసాల మురళీ కృష్ణ యాదవ్, మాల మహానాడు నాయకులు పిడుగు విజయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు ధూపాటి సుకుమార్, సీనియర్ న్యాయవాదులు పీజే లూకా, డి విజయ్, కాకాని నాగేశ్వరరావు, ఎం.అశోక్ బాబు, ఎడారి కోయల గుమ్మడి కళాపీఠం తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొని నివాళులర్పించారు. అక్కడే జరిగిన సభకు సీనియర్ న్యాయవాది పీజే లూకా అధ్యక్షత వహించారు. ఈ సభలో మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ. ప్రస్తుత రాజకీయాలు రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా పనిచేస్తున్నాయని, లౌకిక ప్రజాస్వామ్యానికి ఇవ్వవలసిన ప్రాధాన్యత పాలకులు ఆచరణలో చూపించటలేదని ఆవేదన వ్యక్త చేశారు. భారత రాజ్యాంగాన్ని సమీక్షించుకొని సరైన పద్ధతులు అమలు చేసుకోవడానికి మేధావులందరూ ఎంతైనా కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజాస్వామ్యక విలువలు లౌకిక తత్వానికి పాలకుల విధానం ద్వారా ఆరోధం వస్తూ ఉన్నదని సీనియర్ న్యాయవాది పీజే లూకా ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని ప్రజాస్వామికవాదులు మరకతశిల శక్తులు ఒకటిగా నిలిచి రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు జరిపే లాగా కృషి చేయాలని చెప్పారు. అంబేద్కర్‌ని కొనియాడుతూ గేయాలు ఆలపించారు. హాజరైన సభికులకు యువ అంబేద్కర్ ధూపాటి సుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వినుకొండ పట్టణంలోని సురేష్ మహల్ నందు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అంబేద్కర్ సేవలను స్మరించుకు న్నారు. దేశ సమగ్రతకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషిని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని అంబేద్కర్‌కి అంజలి ఘటించారు.

వైసీపీ ఆధ్వర్యంలో: వినుకొండ పట్టణంలోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పిఏసి మెంబర్, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కార్యాల యంలో, ఆయన నేతృత్వంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. కుల, మత, ప్రాంత వివక్ష లేకుండా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను చేరువ చేస్తున్న ప్రభుత్వమే నిజమైన అంబేద్కర్ సిద్ధాంతాలను ఆచరిస్తోందని నాయకులు పేర్కొన్నారు. పేద కుటుంబాలకు ఉన్నత స్థాయి విద్య అందేలా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను బలోపేతం చేస్తూ, ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. అంబేద్కర్ కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ఒక్క జగన్మోహన్ రెడ్డి నని నాయకులు హర్షించారు.

గుమ్మడి కళా పీఠం ఆధ్వర్యంలో: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కళాకారులు పురవీధులలో అంబేద్కర్ చిత్రపటం పట్టుకొని ప్రదర్శన నిర్వహిస్తూ జోహార్ అంబేద్కర్, భారత నిర్మాత అంబేద్కర్ కు జోహా ర్లు, మీ ఆశయాలు కొనసాగిస్తాం అంటూ నినాదాలు చేస్తూ స్థానిక రైల్వే స్టేషన్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి గుమ్మడి కళా పీఠం కోశాధి కారి ముఖ్యాని రామయ్య మాట్లా డుతూ.. అంబేద్కర్ అందరివాడని, రాజ్యాంగం నిర్మాణం ద్వారా అందరికీ అన్ని విధాల ప్రభుత్వ ఫలాలు అందే విధంగా కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి కళాపీఠం కార్యదర్శి దేవరపల్లి నాగేశ్వరరావు, వ్యవ స్థాపకులు గుమ్మడి వెంకటేశ్వర్లు, కళాకారులు పెద్దలు పారేళ్ళ సుబ్రహ్మణ్యం, సాంబశివరావు, ప్రచార కార్యదర్శి పారేళ్ల దత్తు, పిట్టల శీను, అజయ్ తదితరులు గాయకులు మణి తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో: పట్టణంలో మాలమహానాడు కార్యాలయంలో వినుకొండ నియోజకవర్గం అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రు విజయ మాట్లాడుతూ. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల బానిస బతుకులను రూపుమాపాలని, అందరిని సమానంగా నిలిపేందుకు రాజ్యాం గాన్ని రూపొందించారని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా వర్కింగ్ అధ్యక్షులు గుడిపూడి ఏసురత్నం, వినుకొండ నియోజకవర్గం వర్కింగ్ అధ్యక్షులు బేతం దేవానంద్, గౌరవాధ్యక్షులు పమిడిపల్లి ఇజ్రాయిల్, గౌరవ సలహాదారులు కొమ్మతోటి కృపయ్య, ప్రధాన కార్యదర్శి బొందలపాటి నాగేశ్వరరావు, వినుకొండ అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు రాయని పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

మహానటి సావిత్రి జయంతి వేడుకలు

విశాలాంధ్ర- సత్తెనపల్లి: పట్టణంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో శనివారము మహానటి సావిత్రి జయంతి సంద ర్భంగా సావిత్రి అభిమానులు, కంఠమ నేని వెంకట సాంబశివరావు మెమోరి యల్ సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత సావిత్రి విగ్రహానికి ఉషోదయ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య పూలమాలలు వేశారు. ఆయన మాట్లాడుతూ సావిత్రి నటనలో అత్యున్నత శిఖరాలను అధిరోహించారని కొనియాడారు. కార్యక్రమం లో సత్తెనపల్లి కళాకారులు, సావిత్రి అభిమానులు మాతంగి సాంబశివరావు, బత్తినేని వెంకట లక్ష్మయ్య, జొన్నలగడ్డ రత్నరాజు, ఎం.రాంబాబు, కంబాల శ్రీనివాస్, జవంగుల శ్రీనివాస్, గుర్రం వెంకటేశ్వర్లు, కల్లూరి ఆచారి, అంగర సుబ్బారావు, అంకాళ్ళ రాజు, దస్తగిరి, యెలిసెట్టి వెంకట ప్రసాద్, డాక్టర్ రమాదేవి పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

విశాలాంధ్ర- సత్తెనపల్లి: రఘురామ్ నగర్ ప్రజావేదికలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు దరువూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ నెలకొల్పిన ఆశయాల సాధనకు అందరు కృషి చేయాలన్నారు. దళితుల సాధికారత, పేద, బడుగు వర్గాల శ్రేయస్సు కోసం ఆయన జీవితాంతం కృషి చేశారన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం పరితపించారన్నారు నవభారత నిర్మాణానికి బాటలు వేసిన దార్శనికుడు అని కొనియాడారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-దాచేపల్లి : గోపాళం భ్రమరాంబ రామస్వామి ఫౌండేషన్, కేసానపల్లిలోని గీతా గురుకులం ఉన్నత పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మాచర్ల, గురజాల నియోజకవర్గాల నుంచి 400 మందికి పైగా రోగులు హాజరయ్యారు. వారందరినీ వైద్యులు గోపాళం శివన్నారాయణ, నవులూరి క్రాంతికుమార్ రెడ్డి పరీక్షించి మందులు ఇచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనిశెట్టి సాంబశివరావు, ఉపాధ్యాయ బృందం పర్యవేక్షించారు.

నాయకురాలు నాగమ్మ జయంతి

విశాలాంధ్ర - దాచేపల్లి : పల్నాడు ప్రాంతానికి చెందిన నాయకురాలు నాగమ్మ జయంతి వేడుకలను శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. నడికూడి మూల మలుపు వద్ద ఉన్న ఆమె విగ్రహానికి టీటీడీ పాలకమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె చరిత్రను వివరించారు. గామాల పాడులో నాగమ్మ నిర్మించిన ఆలయ పునః నిర్మాణ పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పల్నాడు బలహీన వర్గాల ఐక్య వేదిక శ్రేణులు, నాగమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ నేతలు పాల్గొన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్: మహతి

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ, వినుకొండ వారు ఈ నెల 13న వినుకొండ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వినుకొండ లోక్ అదాలత్ చైర్మన్, సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు న్యాయమూర్తి ఎం.మహతి తెలిపారు. సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు వివాద కేసులు, కుటుంబ వివాద కేసులు, మనోవర్తి వివాద కేసులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులు తదితర అన్ని కేసులు రాజీ చేసి పరిష్కరించనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. ఎవరైనా కోర్టు పరిధిలో గల కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోదలచినచో నేరుగా తమను సంప్రదించాలని కోరారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - దాచేపల్లి : సమస్యలు పరిష్కరించాలని నగర పంచాయతీ కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం సంబంధిత విభాగం అధికారులకు వారంతా వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్మిక సంఘ నాయకులు అంజనేయరాజు, తెలగపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ సమయాల్లో ఒనగోరే ప్రయోజనాలను తక్షణమే కల్పించాలని, పెరిగిన నిత్యావసర ఖర్చుల మేర జీతాలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను కూడా పెంచాలని కోరారు.

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దుర్గి: భారత రాజ్యాంగ నిర్మాత, తొలి న్యాయ శాఖ మంత్రి డా.బీ.ఆర్ అంబేద్కర్ అని, ఆయన సేవలు మరువలేనివని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన దుర్గిలో శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా బస్టాండ్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. అనంతరం ప్రజలకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరి రమేష్, మేకల దాసు, చాట్ల విజయ్, సింగు నాగేశ్వరరావు, దుర్గెంపూడి జానికీరామయ్య,ఇంజమూరి శ్యామ్, కోట వీరయ్య చౌదరి తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



బొల్లాపల్లి : స్థానిక ఎండిఓ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కంశ్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వీ. కోట నాయక్ అధ్యక్షత వహించారు. అంబేద్కర్ రాజకీయ రిజర్వేషన్లు సాధించి సమాజంలో గౌరవ ప్రదమైన స్థానం కల్పించిన గొప్ప వ్యక్తి అన్నారు. ఎస్ఐ సమీర్ బాషా మాట్లాడుతూ పేదలకు ఓటు హక్కు కల్పించిన మహా నేత డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారి రామకోటయ్య, ఎంపీడీవో మాధురి, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి శ్రీను నాయక్, రాంబాబు నాయక్, బి సునీల్ ,జి. సునీల్ ఎం అంజి నాయక్, ప్రసంగించడం జరిగింది. అలాగే కార్యక్రమంలో రవి నాయక్, రామకృష? నాయక్, వి. బర్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

P.N.C & K.R DEGREE COLLEGE
(Affiliated to Acharya Nagarjuna University)
Palnadu Road, **NARASARAOPET.** Palnadu Dist - 522 601.
Cell : 7993387917, 9848484202, 9849820297, www.pnckr.com.

ADMISSION NOTIFICATION FOR SPOT/"CATEGORY-B" IN M.SC(CS) & M.SC (ORGANIC CHEMISTRY) FOR 2025-2026

Applications are invited for **M.Sc (CS) & M.Sc (Organic Chemistry)** programmes left over and Management quota seats under Spot Admissions for the academic year **2025-2026.**

Sl.No.	Course	Intake	"B" Category Seats (30%)
1	M.Sc (CS)	40	12
2	M.Sc (Organic Chemistry)	30	9

Applications can be download from our College website **www.pnckr.com** (or) directly obtained from the college administrative office at Narasaraopet, free of cost on all working days. The last date for submission of filled in applications are **08-12-2025(Monday).** The eligibility for admission will be as per the Government Order.

The Processing Fee for APPGCET Qualified Candidates is Rs.500/- and Not Qualified Candidates is Rs.800/-

Place : Narasaraopet
Date :06-12-2025

- Dr. M.Prem Chand, M.D., D.M.
Secretary & Correspondent